నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
గురువారం 18 మే 2023

20 లీటర్ల గుడుంబా పట్టివేత



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం లోని కుదురుపల్లి క్రాస్ రోడ్డు వద్ద సుమారు 20 లీటర్ల గుడుంబా ను బుధవారం మహదేవ్ పూర్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రాజకుమార్ కథనం ప్రకారం గంగారం గ్రామానికి చెందిన లావుడ్య లక్ష్మి గంగారం నుండి కుదురుపల్లికి గుడుంబాను తరలిస్తున్నది. నమ్మదగిన సమాచారం మేరకు కుదురుపల్లి క్రాస్ రోడ్డు వద్ద తనిఖీ చేపట్టారు. 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తున్నట్లు ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు. ఎస్సైవెంట మాహదేవ్ పూర్ హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య, కానిస్టేబుల్ ధనుంజయ్ సరస్వతి పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని జీఎస్సార్ ప్రారంభం

నవతెలంగాణ-గణపురం



మండలంలోని బుద్దారం గ్రామంలో ఐకేపీ ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు, సర్పంచ్ గండ్ర ఆగమరావు, మండల పరిషత్ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ ప్రారంభించారు. అనంతరం గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ. రైతులు ధాన్యాన్ని వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో ఐకేపీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

మిషన్ భగీరథ పైపు లైన్
మరమ్మతులు చేపట్టేది ఎవరు ?

ఆర్అండ్‌బీ రోడ్డు పనుల్లో ప్రధాన పైపు లైన్‌కు డమ్మీ
వారం రోజులుగా రెండు పంచాయతీల ప్రజలకు తాగునీటి కటకట



నవతెలంగాణ-గార్ల

గోదావరి నీటి జలాలను ప్రతి ఇంటికి అందించి తాగునీటి సమస్యను తీర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ నీటి సరఫరా లో జరుగుతున్న అంతరాయం ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చుతోంది. ఇందుకు మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రమే నిదర్శనం.

మండల కేంద్రం నుండి శేరిపురం మీదుగా సీతంపేట వరకు పంచాయతీ రాజ్‌శాఖ అధ్వర్యంలో రూ.3.13కోట్ల అంచనాతో నిర్మించనున్న ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణ పనులు ఈ ప్రాంత ప్రజలకు ఊరటనిస్తోంది. కాగా పినిరెడ్డిగూడెం, బాలాజీ తండా గ్రామాల ప్రజలకు తాగునీటి కష్టాలు తెచ్చి పెట్టాయి. ఆర్అండ్‌బీ రోడ్డు పనుల్లో భాగంగా శేరిపురం గ్రామ శివారు కొండలమ్మ చెరువు అలుగు నీటి ప్రవాహం కోసం నిర్మిస్తున్న చప్టా పనుల్లో భాగంగా పినిరెడ్డిగూడెం పంచాయతీ, బాలాజీ తండ పంచాయతీతోపాటు, నగరం గ్రామాలకు తాగునీటిని అందించే మిషన్ భగీరథ ప్రధాన పైపు లైన్ రోడ్డుకు మధ్యలో అడ్డంగా ఉండటంతో సంబంధిత కాంట్రాక్టర్ పైపును పక్కకు నెట్టడం జరిగింది. ఈ క్రమంలో నీటి వృధాను అరికట్టడానికి మిషన్ భగీరథ అధికారులు ప్రధాన పైపు లైన్‌ను డమ్మి చేసి నిర్లక్ష్యంగా వదిలి వేయ డంతో ఈ పైపులైన్ ద్వారా అందిస్తున్న మిషన్ భగీరథ నీరు మూడు గ్రామాలకు వారం రోజులుగా సరఫరా లేక ప్రజలు ఇక్కట్ల పాలవుతున్నారు. అసలే తీవ్రమైన వేసవికాలం మండుతున్న ఎండల నేపథ్యంలో ఏజెన్సీ మారుమూల గ్రామాలైన పినిరెడ్డిగూడెం, నగరం, బాలాజీ తండాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా లేక ఆయా పంచాయతీల అధ్వర్యంలో పంపుల ద్వారా అందిస్తున్న తాగునీరు పూర్తిస్థాయిలో సరిపడక గ్రామాల ప్రజలు పడుతున్న కష్టాలు వర్ణనాతీతంగా మారాయి.

అసలు బాధ్యత ఎవరిది ?

రోడ్డు నిర్మాణం లో భాగంగా చప్టా నిర్మాణ పనులకు రోడ్డు మధ్యలో ఉన్న మిషన్ భగీరథ ప్రధాన పైపు లైన్ అడ్డంగా ఉందని సంబంధిత కాంట్రాక్టర్ మిషన్ భగిరథ పైపు లైన్ ను కట్ చేసి ప్రక్కకు జరిపించారు. మిషన్ భగీరథ పైపు లైన్ మరమ్మత్తు పనులు రోడ్డు నిర్మాణ పనుల్లో భాగం కాదని తమకు సంబంధం లేదని సంబంధిత కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడం శోచనీయం. ఇది ఇలా ఉండగా మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాల్సిన సంబంధిత అధికారులు సైతం కట్ చేసి తొలగించిన ప్రధాన నీటి సరఫరా పైపు లైన్ కు డమ్మీ చేసి నిర్లక్ష్యంగా వదిలివేయడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. రోడ్డు పనుల లో భాగంగా తొలగించిన పైపు లైన్‌ను తిరిగి రోడ్డు పనులు చేపట్టే కాంట్రాక్టర్ నిర్మించాలని మిషన్ భగీరథ అధికారులు చెప్పడం గమనార్హం. ఇరువురు సాకులు చెబుతుండడంతో ప్రజలు తాగునీటి కోసం తండ్లా డుతున్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టు కుంటున్నా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా రోడ్డు నిర్మాణం చేపడుతున్న పంచాయతీ అధికారులు కానీ మిషన్ భగీరథ అధికారులు గాని యుద్ధ ప్రాతిపాదికన మిషన్ భగీరథ ప్రధాన పైపు లైన్‌కు మరమ్మత్తులు చేపట్టి మూడు గ్రామాల ప్రజల తాగునీటి కష్టాలు తీర్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

వారానికి పైగా భగీరథ నీటి సరఫరా లేదు



గత వారం రోజులుగా ఎజన్సీ గ్రామాలైన బాలాజీ తండా, నగరం గ్రామాలకు మిషన్ భగీరథ నీరు సరిఫరా కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీ ద్వారా అందిస్తున్న నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు.

\- రత్నావత్ శంకర్, బాలాజీ తండా సర్పంచ్

అధికారుల దష్టికి అనేక సార్లు తీసుక వెళ్లాను



మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోవడం తో పైపు లైన్ మరమ్మత్తులు చేపట్టి తాగునీటి సరఫరా చేయాలని సంబంధిత అధికారులు దష్టి కి అనేక సార్లు తీసుక వెళ్లడం జరిగింది. తీవ్రమైన వేసవి కాలం లో త్రాగునీటి కొరత లేకుండా అధికారులు తక్షణమే దష్టి సారించి పైపు లైన్ మరమ్మత్తులు చేపట్టి తాగునీటిని అందించాలి.

\- నూనావత్ జ్యోతి, పినిరెడ్డిగూడెం సర్పంచ్

మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా చేస్తాం



రోడ్డు నిర్మాణ పనులలో మరమ్మత్తులకు గురైన పైపు లైన్ పునర్నిర్మాణం కోసం పెద్ద పైపు లు తెప్పించడానికి ఆర్డర్ ఇవ్వడం జరిగింది. నేడు(గురువారం) పైపు లైన్ మరమ్మత్తులు చేపట్టి అదే రోజు సాయంత్రం మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తాం.

\-మిషన్ భగీరథ ఎఈ ఈ వేణు గోపాల్‌రెడ్డి



నాసిరకం ఎరువులు అమ్మితే సీజ్ చేస్తాం

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయభాస్కర్

నవతెలంగాణ-గణపురం

ఎరువుల దుకాణంలో నకిలీ ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయభాస్కర్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని తొమ్మిది ఎరువుల షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు. గోదాములలో నిల్వ ఉన్న ఎరువులు మందులను తనిఖీ చేశారు. రైతులు లైసెన్స్ ఉన్న డీలర్స్ దగ్గర నుండి విత్తనాలు తప్పక కొనుగోలు చేసి రశీదు తప్పక పొందాలన్నారు. విడిగా పత్తి విత్తనాలు కోనుగోలు చేయరాదన్నారు. ధరల పట్టిక, విత్తనముల లభ్యత వివరములను తప్పక ఏర్పాటు చేయాలన్నారు. బోర్డు పట్టిక. ఏర్పాటు చేయకుండా నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఐలయ్య ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు

జాతీయ చెస్ ఛాంపియన్ అండర్ -17 విభాగంలో
ప్రతిభ చాటి రన్నరప్‌గా నిలిచిన సరయు

నవతెలంగాణ-సంగెం



జాతీయ చెస్ ఛాంపియన్ అండర్-17 విభాగంలో మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన వేల్పుల సరయు రన్నరప్‌గా నిలిచింది. పంజాబ్ లో జరిగిన ఈ టోర్నీలో సరయు 8.5 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచింది.నిర్ణీత 11 రౌండ్ల పాటు జరిగిన టోర్నీలో సరయు ఆరు గేముల్లో గెలిచి, ఐదు గేములను డ్రా చేసుకొని అజేయంగా నిలిచింది.కోచ్ బొల్లం సంపత్ వద్ద చెస్ లో ఓనమాలు నేర్చుకున్న సరయు గతంలో అండర్-11,అండర్-13 విభాగాల్లో జాతీయ ఛాంపియన్ షిప్ గా నిలిచింది. మొండ్రాయి గ్రామానికి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన వేల్పుల సరయును శ్రీరత్న పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ మచ్చిక వెంకటేశ్వర్లు అభినందించారు.

నిప్పుల కుంపటి...

పెరుగుతున్న గరిష్ట ఉష్ణోగ్రతలు
నిర్మానుష్యంగా దర్శనమిస్తున్న రోడ్లు
జాగ్రత్తలు తప్పవంటున్న వైద్యులు

నవతెలంగాణ-తొర్రూరు/గూడూరు

గత వారం రోజులుగా దంచి కొడుతున్న ఎండలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మే మొదటి వారంలో వర్షాలు కురవ డంతో కుదుటపడ్డ ఎండలు ఒక్కసా రిగా ఎండల తీవ్రత పెరగడంతో ప్రజ లు ఇబ్బందులకు గురవు తున్నారు. సాధారణంగా 40 డిగ్రీలు ఉంటేనే బయటకు వెళ్లలేని పరిస్థితి ఉంటుంది. అలాంటిది ప్రస్తుతం తొర్రూర్ డివిజన్‌లో 45 డిగ్రీల వరకు గరిష్టంగా ఉష్ణోగ్రతలు నమో దు అవుతున్నాయి. అలాగే గూడూరు మండల కేంద్రంలో 42డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదైంది. సంత కావడంతో మధ్యాహ్నం వెలవెలబోయింది. పల్లె, పట్టణమనే తేడా లేకుండా వడగాలులు వీస్తున్నాయి. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. కాగా తొర్రూర్ డివిజన్‌లో ఉదయం 9 గంటలకే సూర్య ప్రతాపం మొదలవుతోంది. మధ్యాహ్నం ఎండ తీవ్రతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతు న్నారు. వడగాలులు సైతం వీస్తుండడంతో రహదారులన్నీ నిర్మానుషంగా దర్శనమిస్తున్నాయి. భానుడి ప్రతాపం నుంచి తప్పించుకోవడానికి ప్రజలు శీతల పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఎక్కువగా ఇంటివద్దే కూలర్లు, ఏసీ లు వేసుకొని సేద తీరుతున్నారు. అత్యవసరంగా బయటకు వెళ్లేవారు రక్షణ కవచాలు ధరిస్తున్నారు. ఇక ఏజెన్సీలో గూడూర్, కొత్తగూడ, గంగారం మండలాలలో ప్రజలు ఉదయాన్నే బయటకు వెళ్లి పనులు ముగించుకుని 11 గంటల లోపు ఇండ్లలోకి చేరుకుంటున్నారు. వందరోజుల పనికి వెళ్లే కూలీలు ఉదయాన్నే పనిలోకి వెళ్లి వస్తున్నారు. ఉపాధి హామీ పనికి వెళ్లే వారికి ఎండ దెబ్బకు గురికా కుండా పలు జాగ్రత్తలను వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సూ చిస్తున్నారు. పనులు నిర్వహించే చోట ఆశా కార్యకర్తలు ఓ ఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తున్నారు. పలువురు సాయం కాలం 5 గంటల తర్వాత పనులను చేసుకుంటున్నారు. ఎండ వేడిమిని తట్టుకోలేక సోడా బండ్లు, జ్యూస్ సెంటర్లు, చెరుకు రసం తీసుకొని ప్రజలు సేదతీరుతున్నారు. మరికొందరు మధ్యాహ్న సమయంలో చెరువులు బావుల వద్ద ఈత కొడుతూ సేద తీరుతున్న పరిస్థితి.



వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలి...

సాధారణంగా ఎండలో తిరిగే వారే వడదెబ్బకు గురవుతారని అనుకుంటారు. కానీ ఇంట్లో ఉన్నవారు సైతం దీని బారిన పడే అవకాశం ఉంటుంది. ఎండలో తిరిగే వారితో పాటు ఆ సమయంలో పనిచేసే కూలీలు వడదెబ్బకు గురైతే వేడి గాలుల కారణంగా ఇంట్లో కూర్చున్న వారు డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుంది. వద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఇంట్లో చల్లని వాతావరణం ఉండేలా చూసుకోవాలి. వడగాలులు రాకుండా కిటికీలకు పర్దాలు ఏర్పాటు చేసుకోవాలి. మద్యం, కూల్ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. కొబ్బరి బోండాలు, మజ్జిగ వంటివి ఎక్కువగా తీసుకోవాలి. సాధ్యమైనంతవరకు ఎండ సమయంలో కాకుండా సాయంత్రం వేళల్లో పనులు చేసుకునేలా చూసుకోవాలి. వడదెబ్బకు గురైన వారు దగ్గరలోని ఆసుపత్రిలో సంప్రదించాలని వైద్యులు సూచిస్తున్నారు.



కొత్త హంగులతో వరంగల్ బస్టాండ్

నవతెలంగాణ-వరంగల్

ప్రస్తుతం ఉన్న వరంగల్ బస్‌స్టాండ్‌ను ఆధునికరించి కొత్త హంగులతో నిర్మించనున్న నేపథ్యంలో ప్రత్యామ్నా యంగా ప్రయాణికుల సౌకర్యర్థం ఏర్పాటు చేయనున్న బస్ షెల్టర్ స్థలాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య పరిశీలించారు. 3 ఎకరాల స్థలంలో రూ.75కోట్లతో త్వరలో వరం గల్ బస్టాండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగనున్న నేపథ్యంలో ప్ర యాణికుల సౌకర్యర్థం ప్రత్యామ్నాయ బస్ షెల్టర్‌ల ఏర్పాటుపై మున్సిపల్, కుడా, రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పర్యవేక్షించి పలు ఆదేశాలు జారీ చేసారు. ఈ నెల చివరికల్లా ప్రత్యామయ బస్ షెల్టర్ ఏర్పాట్లు పూర్త వ్వాలని అధికారులను ఆదేశించారు. బస్ షెల్టర్‌లు ఏర్పాట్లు పూర్తి అవ్వగానే ఆర్‌టీసీ వారు షిఫ్ట్ అవ్వగానే బస్ స్టాండ్ అభివద్ధి పనులు ప్రారంభమవు తాయన్నారు. 5 అంతస్తులతో నూతనంగా నిర్మించనున్న వరంగల్ బస్‌స్టాం డ్‌లో మొత్తం 32 ఫ్లాట్ ఫామ్‌లు, డ్రింకింగ్ వాటర్, సీటింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టం, కేఫ్టేరియా ఇలా మరిన్ని అధునాతన సౌకర్యాలు ఏర్పాటు చేయను న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ మహేందర్ జి, కుడా పీఓ అజిత్‌రెడ్డి, తహసీల్దార్ సత్యపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను వృద్ధి లోకి తీసుకురావాలి : కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ను వృద్ధిలోకి తీసుకు రావడానికి కావల సిన సహాయసాకారాలు అందిస్తా మని, భూపాలపల్లి జిల్లాను దేశ వ్యాప్తంగా చెప్పుకునేలా మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పే విధంగా కృషి చేయాల ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యా లయంలో గణపురం మండలం చెల్పూర్ గ్రామ సమీపంలో రూ.50 లక్షలతో నిర్మించిన మిల్లెట్ ప్రాసెసింగ్‌పై అధికారులు, మహిళా సంఘాల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. చెల్పుర్ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ను బలో పేతం దిశగ అడుగులు వేయాలని చెప్పారు. మూడు నెలల పాటు సామ్, మామ్ ఎక్కువగా ఉన్న అంగన్వాడీలో మల్టిగ్రెన్ మీల్, రాగి లడ్డు ఇ వ్వాలని నిర్ణయించారు. దాని ఫలితాలను రీసెర్చ్ స్టడీ సబ్మిట్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, సిపిఓ శామ్యూల్, డీఆ ర్‌డీఓ పురుషోత్తం, డీడబ్ల్యూఓ శైలజ, మహిళా సంఘం సభ్యులు, డిస్ట్రిక్ట్ కో ఆర్డినే టర్ తిరుమల్, వాసాన్‌ప్రతినిధి అనిల్, ఉప్పలపాటి తదితరులు పాల్గొన్నారు.

దుబ్బపల్లి భూ సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-గణపురం



దుబ్బపల్లి భూ సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యా లయాన్ని అకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్దిదారునికి పరిహారం అందేలా కషి చేయాలన్నారు. దుబ్బపల్లి గ్రామం జెన్ కో భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోయిన ప్రతి లబ్దిదారునికి భూ విస్తీర్ణాన్ని బట్టి ఆర్‌ఆర్ ప్యాకేజీలో నిర్ణయించిన నిబంధనల మేరకు అర్హులైన ప్రతి లబ్దిదారునికి పరిహారం అందేలా చివరి లిస్ట్ త్వరిత గతిన పూర్తిచేయాలని తహసీల్దార్ సతీష్‌కుమార్‌ను ఆదేశించారు.

పాలిసెట్ పరీక్ష కేంద్రాలను కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణంలోని క్రీస్తు జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరుగుతున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల సరళిని బుధవారం జిల్లా కలెక్టర్ శివలింగయ్య తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించిన సదుపాయాల గురించి ఇన్విజిలేటర్స్, పరీక్షల నియంత్రణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాలలో ఇతరులను అనుమతించకుండా భద్రతను పరిశీలించారు. నిబంధనల మేరకు పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

పేద ప్రజల గొంతుక 'నవతెలంగాణ' పత్రికను ఆదరించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ- భూపాలపల్లి టౌన్

పేద ప్రజల గొంతుక నవ తెలంగాణ పత్రికను ప్రతి ఒక్కరు ఆదరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో నవ తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్‌తో కలిసి నవతెలంగాణ క్యాంపెయిన్ నిర్వహించారు. ఒకే రోజు సంవత్సర చందా పేపర్లు 15 చేసి రసీదులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ సమాజంలోని పేదప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ గుడిసెవాసులకు వెన్నుదన్నుగా ఉంటున్న పత్రిక 'నవతెలంగాణ' మాత్రమేనని అన్నారు. పేద ప్రజల గొంతుకైనా ఈ పత్రికను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఇందులో భాగంగానే నవతెలంగాణ పత్రిక ను ఆదరించి చందాదారులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ భూపాలపల్లి టౌన్ రిపోర్టర్ పుల్ల సజన్, నాయకులు వావిలాల లక్ష్మణ్, రాజయ్య, శ్రీధర్ ,మధు తదితరులున్నారు.



వరంగల్ మార్కెట్‌ను తమిళనాడు బృందం సందర్శన

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ వ్యవసాయ మార్కెట్‌ను బుధవారం తమిళ నాడు రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ అధికారులు సందర్శించారు. ఈసందర్భంగా తమిళనాడులోని మధురై, కడలూర్ కార్యదర్శులు జయరాణి, విజయ, ఇంజనీరింగ్ సూపర్వైజర్ ప్రేమ్ సాగర్, ఏవో సేతురామ్, తదితరులు మార్కెట్ యా ర్డులను పరిశీలించి గాల్వ ల్యూమ్, పవర్ షెడ్ నిర్మాణం, మార్కెట్ లోగల కోల్డ్ స్టోరేజీలను సందర్శించి పరిశీలిం చారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దిడ్డీ భాగ్య లక్ష్మితో సమావేశమయ్యారు. ఖరీదు లైసెన్సుదారులతో ఈ నామ్ తెలంగాణ రాష్ట్రంలోని కమిటీలతో తమిళనాడు రాష్ట్రంలోని మార్కెట్ కమిటీలు అంతరాష్ట్ర క్రయవిక్రయా లు చేసే విధానంపై చర్చించారు. వరంగల్ వ్యవసాయ మార్కెట్ రైతులకు మంచి సేవలు చేస్తుందని ఇంత పెద్ద మార్కెట్ తమ రాష్ట్రంలో లేదని, దాని ఏర్పాటుకు తమిళ నాడు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో జేడీఎం మల్లేశం, డిడిఎం అజ్మీర రాజు, డిఎంఓ ప్రసాద్ రావు, ఉన్నత శ్రేణి కార్యదర్శి బివి రాహుల్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ గ్రామాల్లో పోలిస్ బాస్‌ల విస్తృత పర్యటన

అసాంఘిక శక్తులకు సహకరించొద్దు
ములుగు ఓఎస్‌డి అశోక్ కుమార్

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని దట్టమైన అడవి ప్రాంతంలో గల బంధాల ఏజెన్సీ మారుమూల గ్రామాలు పోచాపూర్, నర్సాపూర్(పిఎల్), అల్లిగూడెం, బొల్లెపల్లి ఆదివాసి గ్రామాలను బుధవారం ములుగు ఓఎస్డి అశోక్ కుమార్, ములుగు డి.ఎస్.పి రవీందర్, పస్రా సీఐ వి శంకర్, స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు లతో కలిసి సందర్శించి, పరిశీలించారు. ఏజెన్సీ గ్రామాల్లోని అక్కడి ఆదివాసి లా జీవన విధానం, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. నర్సాపూర్(పిఎల్) చిన్నపిల్లలకు, విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు బిస్కెట్ ప్యాకెట్లు అందించారు.



నర్సాపూర్ గ్రామస్తులు వారి గ్రామానికి పస్రా-లింగాల రోడ్డును నర్సాపూర్ వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. మిషన్ భగీరథ నీరు ఉండడం లేదని, చదువుకున్న విద్యార్థులు నిరుద్యోగులుగా ఉన్నారని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని గ్రామస్తులు కోరారు. దీనికి స్పందిస్తూ పోలీస్ బాస్ ఓఎస్‌డి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఏ సమస్య అయినా ఆయా శాఖల అధికారుల సమన్వయంతో అభివద్ధికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగుల లిస్టు తయారుచేసి ఆసక్తిని బట్టి జాబు మేళా నిర్వహిస్తామని పేర్కొన్నారు. యువత ఎవరు అసాంఘిక శక్తులకు సహకరించవద్దని, ఎవరైనా కనబడితే వెంటనే పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఆదివారం గ్రామంలోని ప్రతి ఒక్కరూ విద్యావంతులై ఉన్నత శిఖరాల అధిరోహించాలని సూచించారు. ఆటలలో ఆసక్తి ఉన్న విద్యార్థులకు, యువతకు స్పోర్ట్స్ మీట్లు చేసుకోవాలని కోరారు. విప్లవ పార్టీలకు ఆకర్షతులు కావద్దని, వారి వల్ల సమాజానికి ఒరిగిందేమీ లేదని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దష్టికి తీసుకువస్తే మిగతా శాఖల సమావేశంతో వారి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్, సీఐ వంగ శంకర్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు, సివిల్, సీఆర్పీఎఫ్, పోలిస్ లు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా కార్మికుల సంక్షేమానికి కృషి : చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ - హన్మకొండ



మహిళా కార్మికుల సంక్షేమానికి కషి చేస్తానని, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచేందుకు ప్రయత్నిస్తామని ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బాల సముద్రంలోని తెలంగాణ పిండి వంటల కేంద్రాన్ని చీఫ్‌విప్ బుధ వారం సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులతో మాటామంతీలో భాగంగా వారి ఆర్థిక స్థితిగతులు, కుటుంబ వివరాలను తెలుసుకున్నారు. కార్మిక ఉద్యోగ సంక్షేమ మాసోత్సవంలో భాగంగా మహిళా కార్మికులతో ఆయన మాట్లా డారు. మహిళా కార్మికుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తా మని తెలిపారు. సొంతంగా వ్యాపారం చేసుకునే వెసులుబాటు కల్పిస్తామని అన్నారు. 45 మంది మహిళా కార్మికు లకు ఉపాధి కల్పిస్తున్న యాజమాన్యా న్ని అభినందించారు. రానున్న రోజుల్లో మహిళా కార్మికుల ఆర్థిక పురోభివద్ధికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలం గాణ పిండి వంటల పేరుతో తెలంగాణ సంస్కృతిని, ఆచారాలను, ఆహారపు అలవాట్లను కాపాడుతున్న యాజమాన్యాన్ని, కార్మికులకు కతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక ఉద్యోగ సంక్షేమ మాసోత్సవ కో ఆర్డినేటర్ పుల్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు రంజిత్ రావు, వేముల శ్రీనివాస్, 30 వ డివిజన్ అధ్యక్షులు అనిల్, బీఆర్ఎస్ నాయకులు పత్తి సంపత్ రెడ్డి, కార్మికులు ఉన్నారు.

పెండింగ్ రోడ్డు పనులు
త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

రోడ్డు మరమ్మత్తుల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య ఇంజినీ రింగ్ అధికారులను ఆదేశించారు. బు ధవారం కలెక్టరేట్ సమావేశం మంది రంలో ఐటిడిఏ పిఓ అంకిత్, అడి షనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం, డీఎఫ్ఓ రాహుల్‌తో కలిసి ఇం జనీరింగ్ అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల ద్వారా మంజూరైన అభి వృద్ధి కార్యకలాపాలు ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని అన్నారు. పం చాయతీరాజ్, ఆర్అండ్‌బీ, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్ శాఖల ద్వారా మంజూరైన వివిధ పను లు పూర్తి చేసేలా కార్యచరణ రూపొం దించుకోవాలన్నారు. ఇప్పటివరకు తుది దశకు చేరుకున్న రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఏజెన్సీ గ్రామాల్లో రోడ్డు మరమ్మత్తులు పనుల్లో వేగం పెంచాలన్నారు. పోలిస్ శాఖ వారు కోరిన మారుమూల గిరిజ న ప్రాంతాల్లో రోడ్డు మరమ్మత్తులు ఇది వరకు మంజూరైన వాటిని సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్త పనులకు ప్రతిపాదనలు పంపించాల న్నారు. జాతీయ రహదారులపై స్టిక్క రింగ్ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాల న్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టాలని సూచిం చారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి, ఆర్అండ్‌బీ ఈఈ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత, పంచాయత్ రాజ్ ఈఈ దిలీప్ కుమార్, డీఈలు రఘువీర్, మోహన్ రావు, రవీందర్, సంపత్ కుమార్, ఏఈఈలు, ఏఈలు, ఫారెస్ట్ అధికారులు తహసిల్దార్లు శ్రీనివాస్, నాగరాజు, మంజుల, వివిధ రేంజ్ లకు సంబంధించిన ఎఫ్ఆర్‌ఓలు ఈ డిస్ట్రిక్ట్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడిగా పైడాకుల అశోక్

నవతెలంగాణ - ములుగు



ఎఐసీసీ ప్రకటించిన తొమ్మిది జిల్లాల అధ్యక్షుల నియామకంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులుగా జిల్లాలోని గోవింద రావుపేట మండల చల్వాయి గ్రామానికి చెందిన పీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్ ను నియమించినట్లు ఏఐసిసి జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్ బుధవారం నియమక ఉత్తర్వులు వెల్లడిం చారు. ఈ సందర్భంగా అశోక్ పటేల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సీతక్క నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా అన్ని అనుబంధ సంఘాల నాయకులను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి,ములుగు జిల్లా పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులకు, బ్లాక్ కాంగ్రెస్, మండల అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల గ్రామ సీనియర్ నాయకులకు ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రకాష్‌రెడ్డికి పలువురి శుభాకాంక్షలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా రెండోవసారి ఎన్నికైన మండలంలోని వళ్ళెంకుంట గ్రామానికి చెందిన అయిత ప్రకాష్ రెడ్డికి బుధవారం మండలంలోని పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, యూత్, మహిళ నాయకులు,నాయకురాళ్లు శుభాకాంక్షలు తెలిపి, శాలువతో ఘనంగా సన్మానించారు. రెండవసారి నియామకం చేసిన జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, కర్ణాటక కాంగ్రెస్ ఇంచార్జి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, వళ్లెంకుంట ఎంపీటీసీ ఏనుగు నాగరాని లక్ష్మీనారాయణ, ఆన్‌సాన్‌పల్లి సర్పంచ్ గుగులోత్ జగన్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి, యూత్ నాయకులు బొబ్బిలి రాజు గౌడ్, ఆర్ని ఉదయ్, రామిడి సతీష్ పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీలు



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం శ్రీపాద విగ్రహం వద్ద ఎస్సై భవన సేన ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... ప్రతి వాహనదారుడు లైసెన్సు కలిగి ఉండాలని, వాహనాలకు సరైన ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.





ఎస్సీఈయు(సీఐటీయూ) కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్‌లో మంగళవారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నూతన బ్రాంచ్ కమిటీ ఎన్నిక సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బందు సాయిలు అధ్యక్షతన జరగగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బ్రాంచ్ కమిటీ అధ్యక్షులుగా తోగరి శ్రీనివాస్, కార్యదర్శిగా కంపేటి రాజయ్య, కోశాధికారిగా కే. ఏసుబాబు, ఉపాధ్యక్షులుగా వంగాల రామస్వామి, బ్రాంచ్ కమిటీ సభ్యులుగా కెంచ రాము (కే ఎల్ పి), పి. గురవయ్య (కేటీకే వన్), ఎం. లక్ష్మణ్ (కేటీకే సిక్స్), రాములు (డిపార్ట్మెంట్స్), శ్వేత (ఏరియా హాస్పిటల్), ఉమా రాణి, కెంచు ఐలయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను మంద నరసింహారావు అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గానికి అనుక్షణం వెన్నంటి ఉంటూ పలు విషయాలపైన అవగాహన కల్పిస్తూ ముందుకు పోతున్నామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై కూడా కార్మిక వర్గానికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తూ అన్ని యూనియన్ లను ఏకతాటి పైకి తీసుకువచ్చి ఐక్య పోరాటాలను నిర్మిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఈ నెల 19న కలకత్తాలో జరిగే వేజ్ బోర్డులో అన్ని సంఘాలను కలుపుకొని ఐక్యంగా యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి , వేతన ఒప్పందాన్ని పరిష్కరించడంలో సిఐటియు పాత్ర ఉంటుందని అన్నారు. సింగరేణిలో సీఐటీయూ చేస్తున్న కృషిని కార్మికులు గ్రహిస్తున్నారని ఫలితంగా పెద్ద ఎత్తున ఆదరణ కార్మికుల్లో వస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.



భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ వైఖరి మార్చుకోవాలి : కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ వైఖరి మారాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్, భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు విస్లావత్ దేవాన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భూపాలపల్లి జిల్లా లోని ఎకైక బస్ డిపోలో ఉన్న పల్లె వెలుగు బస్సులు నాడు కాంగ్రెస్ హయాంలో పేద ప్రజల కోసం తక్కువ చార్జీలతో నడిపించారని అన్నారు. నేడు బీఆర్ఎస్ పాలనలో అందినకాడికి దోచుకో అన్న చందంగా మారిందన్నారు. భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్డినరి, పల్లె వెలుగు బస్‌లకు ఎక్స్ ప్రెస్ బోర్డ్ తగిలించి అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు. బస్‌లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లో మెడికల్ కిట్ లు, ఎక్స్ ప్రెస్ సీట్‌లు లేవన్నారు. ఈ దోపిడీ పై హెచ్‌ఆర్సీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. బస్ స్టాండ్‌లో ప్రయాణికులకు సరియైన వసతులు లేవని అన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రయాణికులకు భద్రత లేదని, బస్ సెల్టర్ లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బొమ్మకు ముందు (పరకాల) రోడ్డు పై బస్‌లు ఆపడం వల్ల ప్రమాదాలు జరుగతున్నాయన్నారు. నూతనంగా నడిపిస్తున్న సూపర్ లగ్జరీ బస్‌ల సమయ సూచిక బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ హన్మకొండకు ఏసీ బస్‌లు ఎక్కువగా నడిపించాలన్నారు. సింగరేణి కార్మిక కాలనీలు వెయ్యిక్వాటర్స్ రామప్ప కాలనీలో సుమారు రెండు వేల మంది కుటుంబాలు ఉన్నాయని, వారి రవాణా కోసం భూపాలపల్లి నుండి కాలనీకి నాలుగుసార్లు హైదరాబాద్ హన్మకొండకు బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి రూరల్‌అధ్యక్షుడు రామచంద్రయ్య, అంబాల శ్రీనివాస్, భేతెళ్ళి మధుకర్ రెడ్డి, భౌతు రాజేష్, కాగితోజు రమణాచారి, రాజిరెడ్డి, పిప్పాల రాజేందర్, రాములు నాయక్, సమ్మయ్య, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం : ప్రిన్సిపాల్

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలంలోని మోడల్ స్కూల్, కాలేజీలో మోడల్ స్కూల్, కాలేజీలో ఇంటర్ ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాజునాయక్ ప్రకటనలో తెలిపారు. 10 వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 16 నుండి www. tsmodelschools.comసైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులలో 40 సీట్ల చొప్పున సీట్లు ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

తాడిచెర్లలో బొడ్రాయి వేడుకలు ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో బొడ్రాయి వేడుకలు అట్టహాసంగా బుధవారం ప్రారంభమయ్యాయి. దేవతామూర్తి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. బొడ్రాయి, భూలక్ష్మీ, మహాలక్ష్మీ, పోచమ్మ, పోతారాజుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు ఈ నెల 18,19,20 వరకు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు చెప్పారు. 18న గురువారం గోపూజ,యాగశాల ప్రవేశం, మహాగణపతి గౌరి పూజ, 19న శుక్రవారం మండప పూజ, మూలమంత్ర హెూమం, 20న శనివారం విగ్రహ ప్రతిష్టాపన, గర్భశుద్ధి కార్యక్రమాలు నిర్వహించునట్లుగా తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం శనివారం మధ్యాహ్నం కాపురం బ్లాక్-1 ఉపరితలంలో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. సందర్శకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. శనివారం రాత్రి 9 గంటల నుంచి ఆదివారం ఉదయం 4 గంటల వరకు గ్రామ కట్టడి ఉంటుందన్నారు.



వళ్ళెంకుంటలో పారిశుధ్యంపై కసరత్తు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ప్రభుత్వంగ్రామాల్లో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య ప్రణాళికలో భాగంగా బుధవారం మండలంలోని వల్లెంకుంట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నరేశ్ ఆధ్వర్యంలో విస్తతంగా కసరత్తు చేపట్టారు. గ్రామంలో ఆశా వర్కర్, అంగన్వాడీ టీచర్, వివోఏలు అందరూ కలిసి గ్రామంలో వాడవాడకు పాదయాత్ర చేపట్టారు. గ్రామంలో చేయాల్సిన పనులు గుర్తించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది రోడ్లను శుభ్రం చేశారు. రోడ్లకు ఇరువైపులా ముళ్ల పొదలను తొలగించారు. ప్రభుత్వ భవనాలను పరిశుభ్రం చేయడం,మురికి నీటి గుంతల్లో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను మొరంతో నింపడం, ఇంటింటికి తిరుగుతూ చెత్త సేకరణ చేయడం , సేకరించిన చెత్తను సిగ్రిగేషన్ చేయడం లాంటి పనులు చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది, వైద్య, అంగన్ వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన సీఎం కప్ మండలస్థాయి క్రీడా పోటీలు



నవతెలంగాణ-చిట్యాల

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన సీఎం కప్ క్రీడలు బుధవారంతో ముగిశాయి. జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఎంపీపీ దావు వినోద, జెడ్పీటీసీ గొర్రె సాగర్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకే సీఎం కప్ క్రీడలను నిర్వహించినట్లు తెలిపారు. క్రీడాకారులు మండల, జిల్లా రాష్ట్రస్థాయిలో రాణించేలా క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఎంపీడీవో రామయ్య ఎంపీఓ రామకష్ణ సర్పంచి పూర్ణచంద్రావు, ఎంపీటీసీ కట్కూరి పద్మా నరేందర్, పీఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మానసికోల్లాసం, శరీర దృఢత్వానికి క్రీడలు : ఎంపీపీ

నవతెలంగాణ -ములుగు



మానసిక ఉల్లాసం, శరీర దృఢత్వానికి క్రీడలు ఉపయోగపడతాయని ఎంపీపీ గంద్ర కోట శ్రీదేవి సుధీర్ అన్నారు. ఈనెల 15 నుండి 17 వరకు ములుగు మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల జాకారంలో నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంస పత్రాలు అందించినట్లు మండల అభివృద్ధి అధికారి ఇక్బాల్ హుస్సేన్ తెలిపారు. ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విజేతలకు మండల పరిషత్ అధ్య క్షురాలు గంద్రకోట శ్రీదేవి సుధీర్ బుధవారం సర్టిఫికెట్లు అందించారు. కబడ్డీ(పురుషులు) మొదటి స్థానం కన్నాయి గూడెం, రెండవ స్థానం దేవగిరిపట్నం, వాలీబాల్(పురుషులు) మొదటి స్థానం అంకన్న గూడెం, రెండవ స్థానం కన్నాయిగూడెం, వాలీబాల్ (మహిళలు) మొదటి స్థానం మల్లంపల్లి-1, రెండో స్థానం మల్లంపల్లి-2, ఖో ఖో (పురుషులు) మొదటి స్థానం దేవగిరిపట్నం, రెండవ స్థానం మహమ్మద్ గౌస్ పల్లి, అథ్లెటిక్స్ (రన్నింగ్, లాంగ్ జంప్)లో మొదటి, రెండవ బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, తాహాసిల్దార్ సత్యనారాయణ స్వామి, పిఈటిలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన సీఎం కప్ క్రీడలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో సీఎం కప్ తెలంగాణ క్రీడ సంబురాలు బుధవారం విజయవంతంగా ముడి సాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. అన్ని గ్రామాల నుండి ఆసక్తి కలిగిన క్రీడాకారులు పాల్గొని కబడ్డీ, వాలీబాల్, కోకో,అథ్లెటిక్స్ పోటీలలో విజేతలుగా ఫస్ట్,సెకండ్, తృతీయస్థానంలో గెలిచిన జట్లకు దాతల ద్వారా రూ.52000 సేకరించి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. పస్రా గ్రామానికి చెందిన మెహర్ బ్రదర్స్ 15000, ఎస్సై కరుణాకర్‌రావు 9000, మండల ప్రత్యేక అధికారి నాగ పద్మజ 6000, రామకష్ణ వాటర్ ప్లాంట్ 5000, పీఎస్ఆర్ గార్డెన్ శ్రీనివాస్ రెడ్డి 5000, వంశీకష్ణ ఫర్టిలైజర్స్ గోవిందరావుపేట 2000, ఎంపీడీవో ఆఫీసు సూపరిండెంట్ సాయి దుర్గ లక్ష్మీ 3000, ఉప సర్పంచ్ ఏ హనుమంతరావు 2000 దాతల ద్వారా సేకరించి విజేతలకు అందజేశారు. మండల క్రీడల చైర్మన్ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విజేతలుగా నిలిచిన జట్లు జిల్లా స్థాయిలో పాల్గొని విజేతలుగా నిలబడి రాష్ట్ర స్థాయిలో సీఎం కప్ గెలుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, మండల ప్రత్యేక అధికారి నాగ పద్మజ, తాసిల్దార్ ఏ రాజ్ కుమార్, ఎస్ఐ సిహెచ్ కర్ణాకర్ రావు, ఎంఈఓ దివాకర్, ఎంపీడీవో తరఫున సూపరిండెంట్ సాయి దుర్గ లక్ష్మి, ఏపీఓ ప్రసూన, సర్పంచ్ లావుడియా లక్ష్మి, ఉప సర్పంచ్ హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శులు, పీడీలు, పీఈటీలు శ్రీ ఆదినారాయణ, సుధాకర్, కష్ణ, నరేష్, కనకయ్య, దీప్తి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చింత కష్ణ మరియు పుర ప్రముఖులు పాల్గొన్నారు.



గిరిజన మత్స్యకారులకు నైపుణ్యత పరీక్షలు

జిల్లా మత్స్యశాఖ అధికారి పిల్లి శ్రీపతి

నవతెలంగాణ - ములుగు



కన్నాయిగూడెం మండలం పొరేడు చెరువులో స్పెషల్ డ్రైవ్-2లో భాగంగా రెండు గ్రామాలకు కన్నాయిగూడెం 20 మంది సభ్యులు, గంగుగూడెం 15మంది సభ్యులు మొత్తం 24 మంది గిరిజన మత్స్యకారులకు మత్స్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం నైపుణ్యత పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి పిల్లి శ్రీపతి తెలిపారు. గతంలో ఈ రెండు గ్రామాలకు సొసైటీ రిజిస్ట్రేషన్ అయినప్పటికీ కన్నాయిగూడెం గ్రామానికి 25 మంది సభ్యులకు, గంగుగూడెం గ్రామానికి 25 మంది సభ్యులకు సభ్యత్వం తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ 35 మందికి నైపుణ్యత పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. మత్స్య శాఖ జిల్లా అధికారి శ్రీపతి మాట్లాడుతూ వలలు విసరడం, ఈత కొట్టడం, వల లాగడం లాంటి మూడు రకాల పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. పెసా జిల్లా సమన్వయ కర్త కొమురం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల్లో నీలి విప్లవాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. ఉచిత చేప పిల్లలతో పాటు తెప్పలు 75 శాతం రాయితీ తో మోటార్ వాహనాలు ఇస్తుందన్నారు. జీవిత బీమా పథకం కింద 5 లక్షల రూపాయలు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అళ్లెం ప్రభాకర్, ఎంపిటిసి అలం నర్సక్క రాంబాబు, కన్నాయిగూడెం మత్స్య సొసైటీ అధ్యక్షుడు కురసం రాంబాబు, గంగుగూడెం మత్స్య సొసైటీ అధ్యక్షుడు పొడెం శోభన్ బాబు, మత్స్య సిబ్బంది క్రిష్ణ, పెసా మోబిలైజర్ పెద్దల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



యువత క్రీడల్లో రాణించాలి

సర్పంచ్ సత్యనారాయణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

యువత చవులతోపాటు క్రీడల్లో రాణించాలని తాడిచెర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణ అన్నారు. వారం రోజుల క్రితం టిసిఎల్-4 క్రికెట్ గ్రామస్థాయి మ్యాచ్ ప్రారంభించారు.ఇందులో మొత్తం ఆరు జట్లు తలపడగా చివరకు రామిడి రవి, కోట రవి టీమ్స్ జట్లు ఫైనల్‌కు చేరుకొని తలబడ్డాయి. ప్రథమ బహుమతిగా కోట రవి టీం, ద్వితీయ బహుమతిగా రామిడి రవి టీం గెలుపొందాయి.ప్రథమ బహుమతిగా నిలిచిన విజేత జట్టుకు ఉపసర్పంచ్ ఇకదారపు చెంద్రయ్య రూ.10వేలు, ద్వితీయ బహుమతిగా నిలిచిన జట్టుకు మాజీ సర్పంచ్ బూడిద మల్లేష్ రూ.5వేలు అందజేశారు. టోర్నీలో ప్రతిభ కనబర్చిన అల్లం కిరణ్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ సిరీస్ అందజేశారు. కార్యక్రమం లో ఎంపిటిసి రావుల కల్పనమొగిలి, కాళేశ్వర దేవస్థా నం డైరెక్టర్ బండి రాజయ్య, రామిడి గట్టయ్య పాల్గొన్నారు.


కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ క్రియాశీల సభ్యత్వం కలిగి ఉన్న భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి సారయ్య ప్రమాదవశాత్తు ఇటీవల చనిపోయారు. కాగా, వారి కుటుంబ సభ్యులకు ఇటీవల కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకా గాంధీ హైదరాబాద్ లో జరిగిన యువ సంఘర్షణ సభలో చెక్కులను అందజేశారు. కాగా, ఆ చెక్కును అందుకున్న బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా కమలాపూర్ గ్రామంలో రూ.2లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకొన్న ప్రతి కార్యకర్తకు అండగా పార్టీ ఉంటుందని, సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తలకు రూ.2లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కులతో ఆయా కుటుంబాలకు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ రూరల్ ప్రెసిడెంట్ సుంకరి రామచంద్రయ్య, కమలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ తోట సంతోష్, సీనియర్ నాయకులు అంబాల శ్రీనివాస్,స్వామి, రమేష్,తోట రంజిత్, తదితరులు ఉన్నారు.



పరిసరాల పరిశుభ్రత @ 11వ రోజు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో అపరిశుభ్రత పై యుద్ధం మొదలైంది. స్వచ్ఛ గ్రామంగా మహాదేవపూర్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పౌర సమాజంలో మార్పు కోసం ఒక ఉద్యమమే మొదలైంది. సమాజ పరివర్తన ఉద్యమం సర్పంచ్ శ్రీపతిబాపు నాయకత్వంలో పరిసరాల శుభ్రత బుధవారం పదకొండో రోజుకు చేరింది. కారెంగుల శ్రీధర్ రావు ఇంటి నుండి ఆకుతోట వాడ మీదుగా సంబరాతి కిష్టయ్య ఇంటి వరకు రోడ్డుపై మట్టి,చెత్తాచెదారం,పిచ్చిమొక్కలు తొలగించడం జరిగింది. ఆదర్శ గ్రామంగా మహాదేవపూర్‌ను చూడలన్నదే తమ లక్ష్యం అని సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు. ప్రజల ఆలోచన విధానంలో ఆశించినంత కాకపోయినా కొంతైనా మార్పు సాధించాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. చెత్త ఆరు బయట పడవేయద్దని అన్నారు. అనేక వ్యాధులు రావడానికి అపరిశుభ్రతనే కారణమని,గ్రామంలో పరిసరాల శుభ్రత సాధించి తీరుతామన్న ఆశ భావం వ్యక్తం చేశారు. నేల, నీరు,గాలి కాలుష్యం నివారణకు పచ్చదనం,పరిశుభ్రత ఆయుధాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కడార్ల శంకర్,పచ్చదనం-మొక్కలు పంచాయతీస్థాయి సంఘం కన్వీనర్ తోట వెంకన్న,గ్రామ ఇంచార్జీ కార్యదర్శి సమ్మయ్య,కాలనీ వాసులు,పారిశుధ్య కార్మికులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేళ గాని వేళ ఆటలేలా ?

సీఎం కప్ క్రీడలపై సర్వత్రా విమర్శలు
ఎండలకు తల్లడిల్లుతున్న క్రీడాకారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



నిప్పుల కొలిమిని తలపించేలా భానుడు మండుతుంటే కనీసం బయటకు వచ్చే పరిస్థితి లేదు. వేడికి తాళలేక ఓవైపు కూలర్లు, ఏసీలు, ఫ్యాన్లు పెట్టుకొని ఇళ్లల్లో సేదతిరుతుంటే మరోవైపు ఎర్రని ఎండల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తుండటం పలు విమర్శలకు తావిస్తోంది. మండలంలో ఈ నెల 15 నుంచి ప్రారంభమైన సీఎం కప్ పోటీలు క్రీడాకారుల పాలిట శాపంగా మారనున్నాయి. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా చేరుకోవడంతో వడదెబ్బతో ఓ వైపు ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇందుకు నిదర్శమమే తాడిచెర్లలో బుధవారం డోల్క శంకర్ వడదెబ్బతో మతిచెందిన సంగతి తెలిసిందే. ఇంతటి ఎండలో పోటీలు నిర్వహిస్తూ యువకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపణలు వ్యక్తం

జిల్లాలోని అన్ని మండలాల్లో 15 నుంచి 17 వరకు, జిల్లా స్థాయిలో 22 నుంచి 24 వరకు సీఎం కప్ పోటీలు నిర్వహించనున్నారు. 15 నుంచి 36 ఏళ్ల మధ్యలోని యువత ఈ క్రీడల్లో పాల్గొంటున్నారు. అథ్లెటిక్స్, ఫుడ్ బాల్, కబడ్డీ,కోకో,వాలీబాల్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. మండలానికి రూ.15వేల చొప్పున కేటాయించారు. ఈ నిధులతో క్రీడా మైదానం శుభ్రం, స్పోర్ట్స్ మెటీరియల్ కొనుగోలు, ఫ్లెక్సీలు,మైక్, టెంట్లు, కుర్చీలు, టేబుళ్లు, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రైజులు ఇవ్వాలి. క్రీడల నిర్వహణకు మండల స్థాయిలో ఎంపిపి, జెడ్పిటిసి, ఎంపిడిఓ తహశీల్దార్, ఎంఈఓ, ఎస్ఐ, పిడిలతో కమిటీ ఏర్పాటు చేశారు.

పెరిగిన ఉష్ణోగ్రతలు..

మండల వ్యాప్తంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.బుధవారం 44.2 డిగ్రీలు నమోదైంది.ఇలాంటి సమయంలో సిఎం కప్ పేరిట క్రీడా పోటీలు నిర్వహిస్తుండటంతో క్రీడాకారుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎండ వేడికి క్రీడాకారులు కూడా తొందరగా అలసిపోయి డిహైడ్రేషన్ కు గురైయ్యే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

చల్లా ఆర్థికసాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంకు చెందిన మహ్మద్ శేబ్బీర్ ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని బుధవారం అతని ఇంటికి వెళ్లి శేబ్బీర్ కూతురు వివా హానికి పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి తనవంతు ఆర్థిక సహాయం చేశారు. ఆయనవెంట బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు



క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

డీఆర్‌డీఓ పీడీ పురుషోత్తం

నవతెలంగాణ-గణపురం

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిన నిరుత్సాహం చెందకుండా మరోసారి గెలుపు కోసం ప్రయత్నం చేయాలని డిఆర్‌డిఓ పిడి పురుషోత్తం అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని జడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఎస్సై అభినవ్. ఎంపీపీ రజిత, ఎంపీడీవో అరుంధతి, చెల్పూర్ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, ఎంపీటీసీ మోటాపోతుల శివశంకర్ గౌడ్, ఎంఈఓ సురేందర్, ఇంచార్జ్ ఈవోపీఆర్డీ హరిచంద్ర రెడ్డి చేతులు మీదుగా బహుమతులు ప్రదానం చేశారు రాష్ట్ర ప్రభుత్వం క్రీడా నైపుణ్యం వెలికితీసేందుకు ఈ క్రీడలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. మండలంలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో గెలిచి రాష్ట్రస్థాయిలో కూడా గెలవాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో గెలిచి గణపురం మండల పేరును నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజేందర్, తదితరులు పాల్గొన్నారు.



లైట్ మోటర్ వెహికల్ డ్రైవర్లకు అవగాహన

నవతెలంగాణ-గణపురం

కేటీకే ఓసీ త్రీ ప్రాజెక్టులో ఓపెన్ కాస్ట్ మైన్స్‌లలో లైట్ మోటార్ వెహికల్స్ డ్రైవర్లకు బుధవారం అవగాహన కల్పించారు. ఉద్యోగుల రవాణా కోసం ఇతర వాహనాలపై భద్రత అవగాహన పక్షోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ పక్షోత్సవాలు ఈనెల 17 నుండి 31 వరకు సింగరేణి వ్యాప్తంగా భద్రతా వారోత్సవాలు జరుగుతాయన్నారు. లైట్ మోటార్ వెహికల్స్ డ్రైవర్స్‌కు అవగాహన కేటీకే ఓసి త్రీ ప్రాజెక్టులో ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ తీసుకోవాల్సిన రక్షణ పద్ధతులు పాటించాల్సిన ట్రాఫిక్ రూల్స్‌పై డ్రైవర్స్ కు పలు సూచనలు చేశారు. ప్రతి డ్రైవర్ విధిగా యూనిఫామ్ షూ, హెల్మెట్ ధరించాలని ప్రతి లైట్ వెహికల్‌కు విధిగా రెడ్ జండా ధరించాలని అన్నారు. క్వారీలో పార్కింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేటికే ఓసి త్రీ ప్రాజెక్ట్ గ్రూప్ సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి, షిఫ్ట్ అండర్ మేనేజర్ స్వామి, బ్లాస్టింగ్ ఇంచార్జ్ ఉమామహేశ్వరరావు, వర్క్ మెన్ ఇన్‌స్పెక్టర్ సుదర్శన్ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్ అసోసియేషన్ నాయకులు నరేష్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



'పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి'

నవతెలంగాణ-చిట్యాల

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామంలో శానిటేషన్ పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది ప్రతినిత్యం పరిసరాలు శుభ్రంగా ఉండేలా సిబ్బందితో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అందుకు అనుగుణంగా అధికారులు పాలకవర్గం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పిటిసి సాగర్, ఎంపీడీవో రామయ్య, ఎంపీఓ రామకృష్ణ, సర్పంచ్ పూర్ణచంద్రావు, ఎంపీటీసీ కట్కూరి పద్మా నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



చదువుతోపాటు యువతకు క్రీడలు ముఖ్యమే

నవతెలంగాణ టేకుమట్ల

చదువుతోపాటు యువతకు క్రీడలు ముఖ్యమని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని వెలిశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గత 3 రోజులుగా జరుగుతున్న సీఎం కప్ క్రీడలు బుధవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి క్రీడలలో గెలుపొందిన యువకులకు ప్రశంస పత్రాలతో పాటు ప్రథమ, ద్వితీయ షీల్డ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పిటిసి పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ యువత విద్యారంగంలోనే కాకుండా క్రీడా రంగాలలో రాణించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం కప్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాల్లో క్రీడలు నానాటికి అంతరించిపోతున్నాయని, మళ్లీ పాత రోజులను గుర్తుకు తీసుకురావడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. యువత అన్ని రంగాలలో రాణించాలన్నారు. యువత వ్యసనాలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. ఓటమిపాలైన యువకులు నిరుత్సాహానికి గురికాకుండా గెలుపు కొరకు ప్రయత్నం చేయాలన్నారు. మండల స్థాయిలో ఆడిన క్రీడాకారులు, జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఆడి బహు మతులు పొంది మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. తాసిల్దార్ రామారావు, ఎంపీడీవో అనిత, ఎస్సై చల్ల రాజు, మండల స్పెషల్ ఆఫీసర్ రంగారావు, ఎంపివో సురేష్, ఎంఈఓ రఘుపతి, సర్పంచులు చింతలపల్లి విజయ స్వామిరావు, సరోత్తమ్ రెడ్డి, అడగాని లతా రామారావు, నామని రాజేందర్, చదువు మధుర మహేందర్ రెడ్డి, మిట్టపల్లి వనమ్మ రామచందర్, ఎంపీటీసీలు ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి, ఆది సునితా రఘు, పెరుమాళ్ళ చంద్రకళ మొగిలి, కోఆప్షన్ సభ్యుడు అఫ్జల్, యువజన నాయకులు నాన వేణికుమార్, రాజు, బీఆర్ఎస్ మండల నాయకులు, ఆర్ఐ, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సేవలు స్ఫూర్తిదాయకం



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆర్యవైశ్యులు సమాజానికి చేస్తున్న సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని వరంగల్ ట్రాఫిక్ సీఐ బాబూలాల్ అన్నారు. ఆర్యవైశ్య మిత్ర బంధం వరంగల్ జిల్లా అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ తూర్పులో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రాఫిక్ సీఐ బాబూలాల్ దుబ్బ శ్రీనివాస్ తో కలిసి మాట్లాడుతూ ఎండల నుండి బాటసారులకు ఉపశమనం కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఆర్యవైశ్యులు తమ సేవలను నిరంతరం కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా దాతలు నాగేంద్రబాబు, నీరజ లను అభినందించారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు పాల మురళీధర్, పుల్లూరి రఘుబాబు, ఎర్ర ప్రకాష్, చోల్లేటి కిషన్, చిదర శ్రీనాథ్, పల్లా పరమేశ్వర్, జయప్రకాష్, శంకర్, గోపాల్, అంజలి, శ్వేతా, ప్రసాద్, వాసవి, తదితరులు పాల్గొన్నారు.

పింగిళి కళాశాలను సందర్శించిన దాస్యం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ బుధవారం వడ్డేపల్లి పింగిళి కళాశాలను సందర్శించి కళాశాలలోని విద్యార్థినీల ఆరోగ్యంకోసం ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థినిల వసతి గృహం తనిఖీ చేసి అనంతరం వారితో ముఖాముఖి మాట్లాడుతూ అన్ని విధాలుగా అండగా ఉంటానని తన వంతుగా విద్యార్థునిలకు ఒక పూట భోజనం ఏర్పాటు చేస్తానన్నారు. తెలంగాణవ్యాప్తంగా ఉన్న జిల్లాలనుంచి వచ్చిన విద్యార్థునిలు కళాశాలలోని వసతులు విద్యా బోధనను ఉపయోగించుకోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా అధ్యాపకులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని విద్యార్థునిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్ జి సుహాసిని, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ డి. రామకష్ణారెడ్డి, రేణుక, పార్వతి, శిరీష ఇతర అధ్యాపకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కులకు రక్షణ కల్పించాలి

బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ చల్లా శ్రీనివాస్



నవతెలంగాణ-హన్మకొండ

మహిళా హక్కులకు రక్షణ కల్పించాలని హనుమకొండ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ చల్లా శ్రీనివాస్ అన్నారు. హనుమకొండ న్యూశాయంపేటలో జరిగే అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాజకీయ విజ్ఞాన తరగతులు బుధవారం రెండవరోజు మాస్ సావిత్రి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా శ్రీనివాస్ హాజరై తరగతులు ప్రారంభించియ మాట్లాడుతూ 18వ శతాబ్దంలో చేసిన మహిళా చట్టాలేనేటికి చలామణి అవుతున్నాయి ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా చట్టాలు చేసినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. మహిళా సాధికారత ఒక కలలాగే మిగిలిపోయేలా ఉందని శిశు విక్రయాలు, బాలవిక్రయాలు ఆగడంలేదని నేటికీ బాల్యవివాహాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం మహిళలకు ఒక వరం అని దానిని అమలు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారని, సమాన పనికి సమాన వేతనం ఎప్పటికీ అమలు కావడంలేదని, వరకట్న , లైంగిక వేధింపులు ర్యాగింగ్ నిత్యం జరుగుతూనే ఉన్నాయని నేడు ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేసి మహిళలకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వస్కుల సైదమ్మ, కుంభం సుకన్య, రాష్ట్ర సహాయ కార్యదర్శులు అంగడి పుష్ప, వంగళ రాగసుధా, కనకం సంధ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు జ్యోతి, విమల, పుష్పలత, రమ, గడ్డం సుధారాణి, యాకమ్మ, కళ్యాణి, పార్వతీ, అశ్వినీ, శివాణి, బిందు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన రెడ్‌క్రాస్ పాలకవర్గం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రెడ్ క్రాస్ భవన్ సుబేదారిలో ఇటీవల జరిగిన రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ పాలకవర్గ ఎన్నికల్లో గెలుపొందిన చైర్మన్, పాలక వర్గ సభ్యులు బుధవారం రెడ్ క్రాస్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పాలకవర్గ సభ్యులు రెడ్ క్రాస్ సిబ్బంది తో సమావేశంలో చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీలో పనిచేసే సిబ్బంది చేస్తున్న సేవలు చాల గొప్పవన్నారు. రెడ్ క్రాస్ పాలకవర్గం సహాయ సహకారాలు తో మీకు అన్నివిధాల అందిస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు రెడ్ క్రాస్ పాలకవర్గాన్ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, డాక్టర్ ఎం.శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ సిహెచ్.సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ, బాశెట్టి హరిప్రసాద్ రెడ్, క్రాస్ మెడికల్ ఆఫీసర్స్ డా. కిషన్ రావు, డా. సిహెచ్. సత్యం మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఐఎస్ సర్టిఫికెట్ అందుకున్న పల్లెపాడు దామోదర్



నవతెలంగాణ-హనుమకొండ

వినియోగదారుల రక్షణ చట్టం అమలులో గత 30 ఏళ్లుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వినియోగదారుల సంరక్షణ కోసం దేశవ్యాప్తంగా పని చేస్తున్న 70 వినియోగదారుల సంఘాలకు భారతదేశ జాతీయ ప్రమాణాల సంస్థ(బీఐఎస్) ఈ నెల 9, 10 తేదీల్లో జాతీయ స్థాయి నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్ ట్రెనింగ్ ఫర్ స్టాండర్డ్స్ నోయిడాలో రెండు రోజుల బీఐఎస్ నిర్దేశించిన ప్రామాణికాలు పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసింది . ఈ శిక్షణ కార్యక్రమం లో దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షులు డాక్టర్ పల్లెపాడు దామోదర్ పాల్గొన్నారు. గత 30 ఏళ్లుగా వినియోగదారుల చైతన్య కార్యక్రమాలు వివాదాలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. బిఐఎస్ ప్రమాణాలపై దక్షిణాది రాష్ట్రాలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. విద్యాసంస్థల్లోహైస్కూల్, కాలేజీస్థాయిలో 50 మంది విద్యార్థులతో స్టాండర్డ్ క్లబ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. హాల్‌మార్క్ నాణ్యత ప్రమాణాలపై కూడా అవగాయన కల్పిస్తారని తెలిపారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో పాల్గొన్న పల్లెపాడు దామోదర్‌కి డైరెక్టర్ జనరల్ బిఐఎస్ ప్రమోద్‌కుమార్ తివారి సర్టిఫికెట్ అందచే శారు. ఈ కార్యక్రమంలో అనంత్ శర్మ, ప్రెసిడెంట్ అఫ్ కన్స్యూమర్ కోఆర్డినేషన్ అఫ్ ఇండియా, డీకే.సింగ్లా, అరుణ్ కుమార్, ప్రీతిపాండ్యా, సీసీఐ వర్కింగ్ ప్రెసిడెంట్, సీసీఐ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, సీసీఐ తెలంగాణ అధ్యక్షులు మొగిలిచెర్ల సుదర్శన్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



నవతెలంగాణ-వరంగల్

సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సిసిఎస్ సిఐ రమేష్ అన్నారు. వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధి 14వ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో ఏనుమాముల ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో యువతకు అవగాహన సదస్సు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీసీఎస్ సీఐ రమేష్ హాజరై మాట్లాడారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఏదైనా సంఘటన జరిగినప్పుడు తేలికగా నిందితులను పట్టుకోవచ్చున్నారు. సెల్‌ఫోన్‌లో లాటరీ వచ్చిందని ఎవరైనా ఫోన్ చేస్తే నమ్మవద్దని చెప్పారు. ప్రజలసహాయ సహకారాలతో పోలీసులు ఎలాంటి కేసులనైనా పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఎస్సై యాదగిరి, ఏఎస్ఐ లు ఉప్పలయ్య, తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ మున్న, పోలీసులు విశ్వేశ్వర్, శీను,దేవా, నాయకులు గంద్రాతిభాస్కర్, జంగం రాజు, ఈర్ల రాజేందర్, సుదర్శన్, కేతిరి రాజశేఖర్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

పరకాల నియోజకవర్గగడ్డ.. కాంగ్రెస్ అడ్డా

ప్రభుత్వ భూములను ధ్వంసం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-ఆత్మకూర్

బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న సమయం ఆసన్నమైందని..కర్ణాటక రిపీట్ తెలంగాణలో కాబోతుందని పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి అన్నారు. బుధవారం నూతనంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణ ను గీసుకొండ మండల కమిటీ నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ అడ్డాగా మారుతుందని కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీ రైతు, యూత్ డిక్లరేషన్ ప్రజలకు తెలియజేస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లేసిన ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని వారి అవినీతి, అక్రమాలను ప్రజలకు తెలియచేయాలనీ ఇనగాల వెంకట్రాంరెడ్డి పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ భూములను దోచుకుంటూ వాటిని ధ్వంసం చేస్తున్నారని వారి అరాచకాలను ప్రజలకు వివరించాలన్నారు.

ఈకార్యక్రమంలో గీసుకొండ ఎంపీపీ, స్టేట్ జనరల్ సెక్రెటరీ బీమగాని సౌజన్య రామచందర్, మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, శాయంపేట ఎంపీటీసీ భిక్షపతి, నల్ల సురేష్‌బాబు, వజ్ర రాజు, సంగెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ విలాసాగరం వెంకటేశ్వర్లు, డైరెక్టర్ జనగామ రమేష్, గుండేటి శ్రీకర్, గీసు గొండ మండల ప్రధాన కార్యదర్శి కూసం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారపు స్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల రుద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు సంతోష్, కొనాయమాకుల గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేష్, సీనియర్ నాయకులు పులి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

కలెక్టర్లు సిక్తాపట్నాయక్, ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

వరంగల్ మహానగర పాలకసంస్థ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య లు అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో జీడబ్ల్యుఎంసీ, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా)అధికారులతో కలెక్టర్లు సమావేశమై జీడబ్ల్యుఎంసీ పరిధిలో కొనసాగుతున్నా, చేపట్టబోయే అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. గ్రేటర్ వ్యాప్తంగా 4 ప్రాంతాల్లో ఒక్కొక్కటి రూ. 5కోట్ల వ్యయంతో మినీ స్టేడియాలు నిర్మించుటకు గాను టెండర్ ప్రక్రియ, శంకు స్థాపనలు అయినందున వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. బంధంచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. వేసవిలో గ్రేటర్ లోని అన్నిప్రాంతాల్లో త్రాగునీరు ప్రతిరోజు సక్రమంగా అందేలా నిత్యంచర్యలు తీసుకుంటు పర్యవేక్షించాలని, నీటిసరఫరా నిమిత్తం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మానిటరింగ్ సెల్ కు వచ్చే లీకేజీలు,నీటి సంబంధ సమస్యలు, ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. సరఫరాలో ఆటంకం ఏర్పడితే ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా ఆయా ప్రాంతాలకు నీటి సరఫరా చేయాలనీ ఆదేశించారు. నీటి సరఫరా నిర్వహణలో ఇంటర్‌కనెక్షన్ పనులు, స్లూయిస్ వాల్వ ల ఏర్పాటుచేయాలన్నారు. కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా కొనసాగుతున్న కాళోజీ కళాక్షేత్రం పనుల్లో వేగంపెంచి ఆగస్ట్ చివరి లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. భద్రకాళీ మాడవీధుల నిర్మాణ నిమిత్తం వెంటనే టెండర్ ప్రక్రియనుపూర్తిచే యాలన్నారు. ఐఆర్‌ఆర్‌కు సంబంధించి సాంకేతిక అనుమతులు పొంది టెండర్ పిలవాలన్నారు.

వరంగల్ బస్ స్టేషన్ నూతనంగా నిర్మించుటకు గాను వచ్చేనెలలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని హన్మకొండ, వరంగల్ కలెక్టర్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి, బల్దియా ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, కష్ణారావు, బల్దియా ఈఈలు శ్రీనివాస్, రాజయ్య, బిఎల్ శ్రీనివాస్, కుడా ఈఈ భీమ్‌రావ్, పబ్లిక్‌హెల్త్ ఈఈ రాజ్‌కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ఏంటయ్యా డాక్టరూ..!?



ఆక్రమణకు ముందు ఎస్ఆర్ఎస్‌పీ కేనాల్ ...



ఆక్రమణ తరువాత ఎస్ఆర్ఎస్‌పీ కేనాల్ ...



పూర్తికావచ్చిన అనుమతిలేని ఫంక్షన్‌హాల్ ...

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారిపై అనుమతి లేకుండా చేపడుతున్న ఫంక్షన్ హాల్ నిర్మాణంపై అధికారుల చర్యలు లేకుండా పోయాయి..ఒక వైపుఎస్సారెస్పీ కాల్వ ఆక్రమించి నిర్మాణం మరో వైపు ఆర్అండ్‌బీ రోడ్డుకు సెట్‌బ్యాక్ లేకుండా అక్రమ నిర్మాణం సాగుతున్నా అధికారులు ఉదాసీనతా వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణంపై తొలుత కదిలి సందర్శించి పనులను నిలిపివేసిన అధికారులు ఆ తర్వాత మిన్నుకుండి పోవడం వెనుక మతలబు ఏంటాని పలువురు ప్రశ్నిస్తున్నారు.మండలంలోని రాములు నాయక్‌తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఈ ఫంక్షన్ హాల్‌పై నిర్మాణదారుడు ఇప్పటి వరకు ఎలాంటి ధరఖాస్తు చేయలేదు. అనుమతి లేదంటూ అధికారులు నిర్మాణం నిలిపివేశారు. పంచాయతీ అధికారులు మూడు దఫాలుగా నోటీసులు జారీ చేశారు. అయినా నిర్మాణం ఎక్కడ ఆగలేదు. దినదినం నిర్మాణం కాస్తా చివరిదశకు చేరుకొంది. కాల్వను ధ్వంసం చేసి అక్రమ నిర్మాణం చేపట్టడంపై ఇంజనీరు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించిన పోలీసులు విచారణ చేపట్టారు..చట్ట ప్రకారం చర్యలుతీసుకొనడంలో మాత్రం వెనకడుగు వేశారు. కాగా నిర్మాణదారుడైనా ఓ బాధ్యాతాయుతమైన డాక్టర్ తన సొంతఆస్తుల నిర్మాణాలవిషయంలో మాత్రం సమాజానికి, చట్టానికి అతీతుడిగా వ్యవహరించడం పలువురి విస్మయానికి గురిచేస్తుంది. ఇదిలా ఉంటే నిత్యం వరంగల్ నుంచి నర్సంపేటకు ఇదే రహదారిపై వస్తూ వెళ్తున్నా పంచాయతీ అధికారులు, ఇరిగేషన్ ఇంజనీరు అధికారులు ఈ ఆక్రమణపై కన్నెత్తైనా చూడకపోవడం విడ్డూరంగా మారింది. ఇటీవల కబ్జాకోరులు అక్రమసంపాదనకై ప్రభుత్వ స్థలాలను విడిచిపెట్టడంలేదు.. చివరకు కొందరు సాగు నీటికాల్వలను కనుమరుగు చేయడానికైనా వెనుకాడడం లేదడానికి ఇట్టి నిర్మాణమే నిదర్శనం.

మూడు దఫాలుగా నోటీసులు..
పోలీసులకు ఫిర్యాదులు..
అయినా భేఖాతర్...
సాగుతున్న ఫంక్షన్ హాల్ నిర్మాణం
అధికారుల మౌనం వెనుక అంతరార్థం ఏమిటీ
చర్యలకు ఎందుకింతా తాత్సరం..?

అయినా అధికారుల్లో పట్టింపు కొరవడింది.. నోటీసులతో సరిపుచ్చుకొని చేతులెత్తేస్తున్నారు.. ప్రభుత్వ ఆస్తులను కాపాడలేని అధికార యం త్రాంగం ఉండెందుకు లేకెందుకనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి..

కాల్వ ఆక్రమణ..ఆర్అండ్‌బీ రోడ్డుకు సెట్ బ్యాక్ కాకుండనే నిర్మాణం..

ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టడానికి నిబంధనల ప్రకారం తొలత గ్రామ పంచాయతీకి, అనుమతి కోసం ఆన్‌లైన్‌లో డీటీసీపీకి ధరఖాస్తు చేసుకోవాలి. డాక్యుమెంట్‌ల్లో పేర్కొన్న ప్రకారం భౌతికంగా స్థలం ఏమేరకు ఉన్నదో డీటీసీపీ అధికారులు పరిశీలించనున్నారు. ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ధరఖాస్తుదారుడు నిర్మాణ ప్రమాణాలు, కనీస వసతులు, పార్కింగ్‌కు స్థలం కేటాయిస్తున్నట్లు మ్యాప్ డిజైన్‌లో పేర్కొనాలి. అనుమతికై తగినఆధారాలు, డిక్లరేషన్‌ఇవ్వాలి. నిర్మాణ ప్రదేశం వద్ద ప్రధాన రోడ్లు, కాల్వలు ఉన్నట్లయితే ఆయాశాఖల అధికారులచే ఎన్‌వోసీ తీసుకోవాల్సి ఉంది. నిబంధనలను అనుసరించి సెట్ బ్యాక్‌గా నిర్మాణం చేపట్టాలి. ఇందుకు భిన్నంగా ఫంక్షన్ హాల్ భౌతికంగా చూసినట్లయితే ఒక వైపు ఎస్సారెస్పీ డీబీఎం 40/1 పిల్ల కాల్వ ఆక్రమణ, మరో వైపు ఆర్అండ్‌బీ ప్రధాన రహదారికి సెట్‌బ్యాక్ కాకుండనే నిర్మాణం సాగుతున్నాయి. రోడ్డు సెంటర్ నుంచి 75 అడుగుల సెట్ బ్యాక్ నిబంధన అనుసరిస్తే ఫంక్షన్ హాల్ గోడ వరకు వస్తుందని, ఇక పార్కింగ్ ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి.

ఈ నిర్మాణం కోసం ఇప్పటి వరకు ధరఖాస్తు కూడా చేయలేదని పంచాయతీ కార్యదర్శి శ్రవణి కుమారి చెప్పారు. మూడు దఫాలుగా నోటీసులు ఇచ్చామని అయినా ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేస్తున్న డాక్టర్ నుంచి ఎలాంటి స్పందన లేకుండా పోయిందని తెలిపారు. మరో వైపు ఎస్సారెస్పీ ఇంజనీరు అధికారులు ఏకంగా కాల్వఆక్రమణపై పోలీసులకు ఏఈ కిరణ్మయి ఫిర్యాదు చేశారు. ఇరువై రోజులైనా ఇప్పటి వరకు చట్ట ప్రకారం చర్యలు కొరవడ్డాయి. ఇప్పటికైనా అదనపు కలెక్టర్, డీపీవో, ఇరిగేషన్ ఇంజనీరు ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

రైతులను మోసం చేసే రైస్‌మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలి

వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేసి మిల్లును సీజ్ చేయాలని వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్ సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలను ఆదేశించారు. బుధవారం మండలంలోని నాగారం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు కమలాపూర్ మండలం గూడూరు గ్రామ శివారులో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నగరపోలీసు కమిషనర్ ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేసేందుకు వచ్చిన సీపీతో రైతులు తమ గోడు వెల్లబోసుకున్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో రైస్ మిల్లర్లు తరుగుపేరుతో మోసాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉండగా ఒక్కో బస్తాకు 2 నుంచి 3 కిలోల చొప్పున తరుగు తీస్తూ రైతులను నిలువుదోపిడి చేస్తున్నారని రైతులు సీపీకి ఫిర్యాదు చేశారు. తక్షణమే సీపీ స్పందిస్తూ రైతులు ఇచ్చిన ఫిర్యాదుతో ముచ్చర్ల నాగారం క్రాస్ రోడ్ వద్ద ఉన్న సప్తగిరి రైస్ మిల్లును పోలీస్ కమిషనర్, టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్,



స్థానిక పోలీస్ అధికారులతో కల్సి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో ధాన్యం తూకం సమయంలో రైస్ మిల్ యాజమాన్యం రసీదులపై నమోదు చేసిన తూకం వివరాలు, తరుగు వివరాలను పరిశీలించి రైస్ మిల్ సిబ్బందిపై సీపీ ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు రైస్ మిల్లు పై చట్టపరమైన చర్యలు తీసుకోవలసిందిగా పోలీస్ కమిషనర్ సంబందిత పోలీస్ అధికారులను ఆదేశించారు.

గొర్రెలు పంపిణీ ఎప్పుడో చెప్పకుండా డీడీలు ఎందుకు ?

22న కలెక్టరేట్ ముందు జీఎంపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ-మట్టెవాడ

గొర్రెల పంపిణీపై ప్రభుత్వం స్పష్టమైన తేదీని ప్రకటించకుండా గొల్ల కురుమల నుండి డిడిల రూపంలో గొల్ల కురుమల నుండి సొమ్మును దండుకోవడం ఏంటని గొర్రెల పంపిణీ తేదీ ప్రకటించకపోతే ప్రభుత్వం గొల్ల కురుమల ఆగ్రహానికి గురికక తప్పదని జీఎంపీఎస వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరికి మధుకర్ హెచ్చరించారు. జిల్లా అధ్యక్షులు నగరబోయిన సారంగం అధ్యక్షతన బుధవారం జేడీ ఆఫీస్‌వద్ద జిల్లాకార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్ల పంపిణీ పై ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందని గొర్ల పంపిణీపై తేదీని ప్రకటించకుండా ప్రభుత్వ ఖజానాను నింపుకోవడం కోసం గొల్లకురుమల చేత డిడిలు కట్టించి వారిని అప్పులపాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గొర్రెల పంపిణీకి తేది ప్రకటించకుండా డీడీలు కట్టించుకుంటూ ఆలస్యం చేస్తే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. వరంగల్ జిల్లాలలో ఇప్పటివరకు 515 మంది డీడీలుకట్టి గొర్ల కోసం ఎదురుచూస్తున్నారని వారికి ఇప్పటి వరకు గొర్రెలివ్వకుండా నిర్లక్ష్యం చేశారని ఇప్పుడు ఈ నెల రోజుల్లో మళ్లీ రాష్ట్ర వ్యాప్తంగా హడావిడిగా వేలాది మందిని డిడిలు తీయించారని ఎన్ని నిధులు ఉన్నాయో చెప్పడంలేదని కనీస ప్రణాళిక లేకుండా అందరిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. మునుగోడులో అమలు చేసిన విధానాన్నే నేడు కూడా అమలు చేయాలన్నారు. ఇప్పటికే దశలవారిగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులకు మరియు శాసన సభ్యులకు మెమోరాండాలు ఇచ్చామని ఎలాంటి స్పందన లేదన్నారు. మరో వారం రోజుల్లో గొర్రెల పంపిణీ ప్రారంభించకుంటే ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మే 22న వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు చల్లమల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కావటిసారయ్య, జిల్లా కమిటీ సభ్యులు నాంచారి కుమారస్వామి, జలిక లింగన్న తదితరులు పాల్గొన్నారు.

రామసురేందర్ సంస్మరణ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-వరంగల్

పేదల ఆప్తుడు ప్రజాప్రతినిధి కామ్రేడ్ రామసురేందర్ 22వ సంస్మరణ సభ జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నలిగంటి రత్నమాల పిలుపునిచ్చారు. గురువారం ఉదయం 10 గంటలకు స్థలం ఏసీరెడ్డి నగర్ సీపీఎం కార్యాలయంలో అమరజీవి కామ్రేడ్ రామ సురేందర్ పేదల అట్టడుగు వర్గాల ఆశాజ్యోతిగా వారి నాయకుడిగా ప్రజా సమస్యలు ఎక్కడున్నా అక్కడ చేరి సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలు నిర్మించారు. కామ్రేడ్ సురేందర్ సీపీఎం నాయకునిగా మార్క్సిస్ట్ సాధన కొరకు అహర్నిశలు శ్రమించారు. కామ్రేడ్స్ సురేందర్ ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇల్లు నిర్మించాలని ఆరాటపడ్డాడు.

పేదలందరినీ సమీకరించి ఏసీరెడ్డినగర్, మైసమ్మ నగర్, పాడి మల్లారెడ్డి నగర్, కాశికుంట తదితర ప్రాంతాలలో వేలాది గుడిసెలు వేయించాడు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు ఎన్ని కేసులు బనాయించినా పోలీసులు లాఠీచార్జ్ చేసి ఎంతో నిర్బంధించినా, ఎన్ని కేసులు పెట్టినా, కేసులు జైలుకు సహితం వేరవలేదు. ఎన్నడూ తన కుటుంబ స్వార్థం చూసుకోలేదు. తన భార్యపిల్లలకు క్షేమం కంటే ప్రజల క్షేమం కొరకు అనునిత్యం పాటుపడ్డాడు అందుకే ప్రజాదరణ చురుకున్న ప్రజానాయకుడిగా నిలిచాడని రత్నమాల పేర్కొన్నారు.

ఈఎస్ఐ సిబ్బందికి జీతాలు పెంచాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈఎస్ఐ హాస్పిటల్ , డిస్పెన్సరీల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందికి జీతాలు పెంచాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ హాస్పిటల్, డిస్పెన్సరీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందికి జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా వరంగల్‌లోని ఈఎస్ఐ హాస్పిటల్ ముందు ఏఐటీయుసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నారపు రమేష్ మాట్లాడుతూ 9వ పీఆర్సి సందర్భంగా ఔట్సోర్సింగ్, నర్సింగ్ సిబ్బందికి జీవో నెంబర్ 14 ప్రకారం రూ.17,500 చెల్లించేవారని, కానీ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 33 ప్రకారం సిబ్బందికి రూ.17,500 నుండి రూ.25,140కి జీతాలు పెంచడం జరిగిందన్నారు. ఈ జీవోను అనుసరించి ఈఎస్ఐ డైరెక్టర్ పరిధిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి కూడా జీతాలు రూ.25,140 చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఇదే విషయంపై సంబంధిత అధికారులకు అనేకసార్లు ఉత్తరాల ద్వారా విన్నవించినప్పటికీ సమస్యను దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న సిబ్బంది గత రెండేళ్లుగా నెలకు దాదాపు రూ.10వేలకు పైగా నష్టపోతు ఉద్యోగాల్లో కొనసాగుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఈఎస్ఐ హాస్పిటల్‌లో పనిచేస్తున్న సిబ్బందిని సమీకరించి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పుల రవి, నాయ కులు బాలరాజు, జహంగీర్,సమీర్, రేవతి, ఈశ్వరి, దీపిక, శ్రీలత, రమ, దేవేంద్ర, నర్మద, సునీత, శ్యామల, మహేశ్వరి, శోభ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-రాయపర్తి

చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మరణం చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు. స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించుకున్నారు బాల్యమిత్రులు. వివరాల్లోకి వెళితే మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన ఎనబోయిన అజయ్ ఇటీవల బ్రెయిన్‌స్ట్రోక్‌తో మృతి చెందాడు. మృతుడు కొండూరు ప్రభుత్వ పాఠశాలలో 2002-03 సంవత్సరంలో పదవతరగతి చదువుకున్నాడు. ఈ బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులు బుధవారం మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.65 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తమతో చదువుకున్న మిత్రుడు చిన్న వయసులో అకాల మరణం చెందిన అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తమ బ్యాచ్ లో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా కుటుంబానికి అందరంఅండగా ఉంటామన్నారు. ఈ కార్యక్ర మంలో పూస మధు, నారాయణ, ప్రదీప్, సోమయ్య సురేష్, రాజు, సుమతి, అనిత, రాజేష్, రజిత, లక్ష్మీ, సంధ్యారాణి, విజయ్, మాధవి, రవి, సరోజలు పాల్గొన్నారు.

మిల్లు స్థలంలోనే కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆజంజాహి మిల్లు కార్మికులకు మిల్లు స్థలంలోనే ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఎల్బీనగర్‌లోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఏకైక భారీ పరిశ్రమ అయిన అజాంజహి మిల్లు మూతపడడంతో కార్మికులు రోడ్డున పడ్డారని, వారిని బలవంతంగా వారి క్వార్టర్స్ నుండి వెళ్లగొట్టడంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించి 18 ఏళ్లుగా పోరాడి విజయం సాధించారన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ప్రతీకార్మికునికి ఆజంజాహిమిల్లు స్థలంలోనే 200 గజాల స్థలాన్ని ఇవ్వాలన్నారు. అదేవిధంగా కార్మికుల కష్టార్జితంతో ఏర్పరచుకున్న యూనియన్ కార్యాలయాన్ని భూకబ్జాదారుల నుండి కాపాడాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు ఇనుముల శ్రీనివాస్, నాగపూరి వెంకటేశ్వర్లు, బీడీసంఘం నాయకులు ఎండీ.ఖాసిం, ఐఎన్‌టియుసి నాయకుడు పుల్ల రమేష్, ప్రజాసంఘాల నాయకులు ఆకుల మురళి, కొంపల్లి ప్రవీణ్, ఐఎఫ్‌టియు నాయకులు ఆరెల్లి కష్ణ, గంగుల దయాకర్, రాజు, టీఆర్ఎస్ కార్మిక విభాగం, ఏఐటీయూసీ నాయకులు భోగి సురేష్, గన్నారపు రమేష్‌లు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఎన్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాలరావు



నవతెలంగాణ-హన్మకొండ

వేసవిలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్న దష్ట్యా విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని ఈ నేపథ్యంలో వినియోగదారులకు నిరంతరా యంగా విద్యుత్తు ఇవ్వడానికి విద్యుత్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎన్‌పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాలరావు అధికారులను కోరారు. బుధవారం నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ విద్యుత్ భవన్ హనుమకొండ నక్కలగుట్టలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గోపాలరావు డైరెక్టర్లు గణపతి, సంధ్యారాణి, మోహన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, కరీంనగర్, పెద్దపల్లి జగిత్యాల జిల్లాల ఎస్ఈ, డీఈఎస్ఏ ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సమీక్షా సమావేశంలో సీఎండి గోపాలరావు మాట్లాడుతూ రోజురోజుకు వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని దీని దష్ట్యా అందరూ విధిగా హెడ్ క్వార్టర్స్ లో ఉండాలని రాత్రి పూట షిఫ్ట్‌లో ఉంటూ ఫ్యూస్‌ఆఫ్‌కాల్స్ ను అటెండ్ చేయాలన్నారు. గహ సర్వీసులను వ్యవసాయ సర్వీసులతో అనుసంధానం చేయాలని కోరారు. వినియోగదారుల సర్వీసులను మొబైల్ నంబర్లను డేటాబేస్ లో పొందుపరచలన్నారు. వర్క్ ఆర్డర్స్ పూర్తి చేయాలని ట్రిప్పింగ్ బ్రేక్‌డౌన్ నివారించాలన్నారు ట్రాన్స్ఫార్మర్ల రిపేర్లు పెంచాలని దత్తత గ్రామాల్లో చేపడుతున్న అభివద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగంగా పూర్తి చేయాలని ఓవర్ లోడ్ ట్రాన్స్ ఫార్మర్లపై భారం పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

బిల్లింగ్ కాని సర్వీస్‌లను గుర్తించి బిల్లింగ్ అయ్యేటట్లు చూడగలరు. గిరివికాస, నాయి బ్రాహ్మణ,దోబీ ఘాట్ , లాండ్రీ సర్వీసుల మంజూరులో జాప్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గణపతి, సంధ్యారాణి మోహన్ రెడ్డి,తిరుపతిరెడ్డి, సీజీఎంలు, ఎస్ఈ, డిఈ ఐటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టి ఇవ్వాలి : సీపీఎం



నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టి ఇవ్వాలని బచ్చన్నపేట మండలంలోని గోపాల్ నగర్‌లో ఇల్లు లేని నిరుపేదలకు కట్టు ఇవ్వాలని సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ వినయలతకు వినతి పత్రం అందించారు. సీపీఎం మండల కమిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ 174 నంబరు ప్రభుత్వ భుమిలో గోపాల్ నగర్ ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రుం ఇండ్లు కట్టిఇవ్వాలని, లేని యెడల సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసి పేదలకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామల్ల అశోక్, కల్లెం రమేష్, కడకంచి బాలరాజు, గంగరబొయిన బుచ్చవ్వ, కల్లెం షైలజ, యాదగిరి, నరేష్, రాజవ్వ, మణెమ్మ, ఎల్లమ్మ, గోపాల్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

సంజీవరావుకు రాజ్యాంగం బహూకరణ



నవతెలంగాణ-మహబూబాబాద్

అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావుకు సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ భారత రాజ్యాంగం పుస్తకాన్ని అందజేశారు. బుధవారం మానుకోటజూనియర్ కళాశాల మైదానంలో సిరిపురం వీరన్న తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన రాజ్యాంగాన్ని సాదుల శ్రీనివాస్ ద్వారా కామ సంజీవరావుకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల కోసం ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి అంబేద్కర్ ఆశయ సాధనలో గత 35 సంవత్సరాలుగా కామ సంజీవరావు కృషి చేస్తున్నారని, దళిత రత్న అవార్డు పొందారని, ప్రతీ ఏటా మహనీయుల జయంతి, వర్ధంతి, సామాజిక ఉద్యమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఉద్యమకారులకు, క్రీడాకారులకు అండదండగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్ర, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్పీ



నవతెలంగాణ-దంతాలపల్లి

గ్రామస్తులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. ఈ మేరకు బుధవారం దాట్ల గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహించిన నేరాలు వాటి వల్ల జరిగే అనర్ధాలు నష్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. కుల, వర్గ, వర్ణ వివక్ష చూపరాదని అన్నారు. పోటీ ప్రపంచంలో అవసరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామంలోని ఎనిమిది మంది అనాథ వృద్ధులకు ఒక్కొక్కరికి 25 కేజీల చొప్పున బియ్యాన్ని, గ్రామంలోని యువతకు క్రికెట్ కిట్టుని అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, తొర్రూర్ సిఐ సత్యనారాయణ, ఎస్సై కూచిపూడి జగదీష్, పిఎసిఎస్ చైర్మన్ రాము గౌడ్, సర్పంచ్ కొమ్మినేని రవీందర్, ఎంపీటీసీ కొమ్మినేని సతీష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్వరాష్ట్రంలో ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు : ఎంపీపీ



నవతెలంగాణ-పెద్దవంగర

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ప్రతీ ఇంటికి బీఆర్ఎస్ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. బుధవారం బావోజీ తండాకు చెందిన బానోత్ చంద్రకళకు మంజూరైన 'కల్యాణ లక్ష్మి' చెక్కును స్థానిక సర్పంచ్ బానోత్ జమున గోపాల్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'కల్యాణ లక్ష్మి' పథకం నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ భూక్య లష్కర్, తొర్రూర్ మాజీ ఎంపీపీ బానోత్ కమ్లి, మాజీ ఎంపీటీసీ బానోత్ గంగ్లీ, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు బానోత్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జాటోత్ సీతారామ్, నాయకులు బానోత్ కిషన్, బానోత్ రాంసింగ్, బానోత్ తేజ పాల్గొన్నారు.

సీఎం కప్ విజేతలకు బహుమతులు ప్రధానం



నవతెలంగాణ-నెల్లికుదురు

సీఎం కప్ క్రీడలో పాల్గొని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసినట్లు ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, క్రీడల కన్వీనర్ కన్వీనర్ ఎంపీడీవో శేషాద్రి, ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్, తహసిల్దార్ యోగేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్‌గౌడ్, ఎంఈఓ గుగులోతు రాము, సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డిలతో కలిసి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రశంసాపత్రంతో పాటు నగదు బహుమతిని కూడా అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బండారు పార్థసారథి, పంచాయతీ కార్యదర్శి కొచ్చర్ల వెంకటేశ్వర్లు, పీఈటీ ఐలయ్య, బిక్షపతి, కిషన్, ఇమామ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపట్ల జాగ్రత్తలు పాటించాలి



నవతెలంగాణ-నెల్లికుదురు

సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని నెల్లికుదురు పోలీస్ బృందం హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి, కానిస్టేబుల్ యాకస్వామి, వెంకన్న, రమ అన్నారు. మండల కేంద్రంలోని బుధవారం నెల్లికుదురు ఎస్సై క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు యువతకు ఎండాకాలం జాగ్రత్తలు, సైబర్ నేరగాళ్లపై తీసుకునే జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ పని మీద బయటకు వెళ్లాలన్న ఉదయం పూట వెళ్లి పనులు చేసుకుని తిరిగి పదిన్నర 11 గంటలకే ఇల్లు చేరుకోవాలని, అక్కడక్కడ నీరు ఎక్కువ తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అంతే కాకుండా సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఫోన్లలో ఎక్కువ లింకులు ఇచ్చి అది చూడండి డబ్బులు వస్తాయి అంటూ మనల్ని మోసగించేందుకు ప్రయత్నం చేస్తున్న వారిపట్ల జాగ్రత్తలు తీసుకొని వాటి లింకులను ఓపెన్ చేయకుండా ఉండి మనకు సంబంధించిన పిన్‌నెంబర్లు, ఆధార్ నెంబర్, బ్యాంక్ అకౌంట్ నెంబర్లు, పర్సనల్ సంబంధించిన డీటెయిల్స్‌ను ఎవరికీ కూడా ఫోన్‌లో చెప్పవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో యువతీ, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



నవతెలంగాణ-నర్మెట్ట

గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. బుధవారం నర్మెట్ట మండల కేంద్రంలో నర్మెట్ట వెల్దండ క్రాస్ రోడ్డు నుండి ఉర చెరువు వరకు గల రోడ్డుకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి శంకుస్థాపన చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి నుంచి గ్రామాలు అభివృద్ధికి నోచుకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్మెట్ట సర్పంచ్ కమలాకర్ రెడ్డి, ఎంపీపీ గోవర్ధన్, జెడ్పీ కో-ఆప్షన్ మెంబర్ ఎండి గౌస్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సురేష్, మాజీ అధ్యక్షుడు సుధాకర్, నాయకులు జయరాం శేషి, సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుర్తుతెలియని జంతువు దాడిలో బలైన బర్రె



నవతెలంగాణ-బచ్చన్నపేట

గుర్తు తెలియని జంతువు దాడిలో నిరుపేద రైతు బర్రె బలైన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. రైతు ఎరుకలి మంగయ్య తెలిపిన వివరాల ప్రకారం తాను రోజు మాదిరిగానే మంగళవారం సాయంత్రం తన వ్యవసాయ క్షేత్రంలో తనకున్న పశువులను మేపి దొడ్డిలో కట్టి వచ్చానన్నారు. బుధవారం ఉదయం పాలను ఇటుకరానికి బావి దగ్గరికి వెళ్లి చూడగా తనకున్న బర్రె పడిపోయి ఉందని, బర్రెవద్దకు వెళ్లి చూడగా బర్రెను పూర్తిగా కడుపును పీక్కొని తిన్నట్లుగా కనిపించిందన్నారు. ఇది కుక్కలదాడి లాగాలేదని వేరే జంతువు ఏదైనా ఇక్కడ క్షేత్రాల్లో సంచరిస్తున్నట్లుగా అనుమానం ఉందన్నారు. బర్రె విలువ సుమారు 90వేల రూపాయలు ఉంటుందని, రైతును ప్రభుత్వం ఆదుకోవాలని పలు రైతులు కోరారు. ఇదిలా ఉండగా ఈ సంఘటనతో రైతులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

యువత ఉన్నతికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-పెద్దవంగర

యువత పక్కదారి పట్టకుండా క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, జిల్లా సహకార అధికారి ఎస్డీ ఖుర్షీద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ ముగింపు ఉత్సవాల్లో వారు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, తహశీల్దార్ రమేష్ బాబు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ బహుమతులు అందజేశారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎస్సై రాజు, ఎంపీఓ సత్యనారాయణ, ఉపసర్పంచ్ రాము, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, కారోబార్ కుమారస్వామి, పీఈటీలు శ్రీనివాస్, గీత, సునిత, వెంకన్న, మహేందర్, సీసీలు పద్మ, సుజాత, సుధాకర్ పాల్గొన్నారు.



బీజేపీని ప్రతిఘటించండి... భారత్‌ను రక్షించండి...

జూన్ 4న కొత్తగూడెంలో లక్ష మందితో సీపీఐ ప్రజాగర్జన జయప్రదం చేయండి - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా కంటక మతోన్మాద కార్పొరేట్ బీజేపీని ప్రతిఘటించాలని భారతదేశాన్ని పరిరక్షించాలనే నినాదంతో జూన్ 4న కొత్తగూడెంలో సీపీఐ ఆధ్వర్యంలో లక్ష మందితో నిర్వహించే ప్రజా గర్జన జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపు నిచ్చారు. బుధవారం మహబూబాబాద్‌లో వీర భవన్‌లో తమ్మెర విశ్వేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ మహబూబాబాద్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో సాంబశివరావు మాట్లాడారు. మతోన్మాద బీజేపీ కుట్రలను ప్రజలకు వివరించేందుకు సీపీఐ ఆధ్వర్యంలో ఒకనెల రోజులుగా ఇంటింటికి సీపీఐ కార్యక్రమం నడుస్తున్నదని, ఇంటింటికి సీపీఐ ముగింపు సందర్భంగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జూన్ 4న ప్రజా గర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికలలో బిజెపికి కాలం చెల్లిందని అన్నారు. 2024లో పార్లమెంటుకు జరిగే ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయం అయిందని, దేశవ్యాప్తంగా బిజెపికి హటావో దేశ్‌కి బచావో నినాదంతో ముందుకు పోతున్నామని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే తెలంగాణలో కేసీఆర్ పై పోరాటాలు తప్పవని అన్నారు. రానున్న ఎన్నికల్లో పొత్తులపై కేసీఆర్ స్పందించకుంటే సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో 119 సీట్లలో పోటీ చేస్తున్నామని అన్నారు. రానున్న కాలంలో సీపీఐ మరిన్ని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. కొత్తగూడెం సభకు మహబూబాబాద్ జిల్లా నుంచి 2000 మంది రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెలపల్లి శ్రీనివాసరావు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ జిల్లాల కార్యదర్శులు బి.విజయ సారధి, మేకల రవి, రాజారెడ్డి, కర్రె బిక్షపతి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.అజయ్ సారధిరెడ్డి, తమ్మెర విశ్వేశ్వరరావు, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేసిన కలెక్టర్, ఎస్పీ, రెడ్‌క్రాస్ సభ్యులు





నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ తమిళ సై సౌందర్య రాజన్ బుధవారం సాయంత్రం డోర్నకల్ రైల్వే స్టేషన్లో మహబూబాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్చంద్ర గవర్నర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. గవర్నర్ తమిళ్ సైసౌందర్య రాజన్ భద్రాచలం, ఖమ్మంలో ఆదివాసీల సమస్యలు అధ్యయనం చేసేందుకుపర్యటించారు. అనంతరం ఖమ్మం నుంచి మణుగూరు ప్రత్యేక రైలులో హైదరాబాద్ వెళ్లే క్రమంలో డోర్నకల్ రైల్వే స్టేషన్లో ముందస్తుగా ఇచ్చిన సమాచారం మేరకు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులతో మాట్లాడారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పివి ప్రసాద్, వైస్ చైర్మన్ భానోత్ నెహ్రూ రాథోడ్, కోశాధికారి మాధవ పెద్ది వెంకటరెడ్డి, గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించారు. మహబూబాబాద్ జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛంద సేవా కార్యక్రమాల ఫోటో ఆల్బమ్‌ను గవర్నర్‌కు అందజేశారు. ఫోటో ఆల్బమ్‌ను ఆసక్తిగా తిలకించిన గవర్నర్ రెడ్ క్రాస్ కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, డోర్నకల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా పరిధిలో జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య చెప్పారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డిసిపి సీతారాంతో కలిసి రోడ్డు భద్రతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పెంబర్తి నుండి కరుణాపురం వరకు విస్తరించి ఉన్న జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో 8ప్రాంతాలను ప్రమాదకంగా గుర్తించామని, అధిక శాతం వ్యతిరేక దిశలో వాహనదారులు రావడం, నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను క్రాస్ చేయడంవల్ల ప్రమాదాలు జరుగుతాయన్నారు. జనగామ నుండి నెల్లుట్ల ఫ్లై ఓవర్ మీదుగా మొండ్రాయి వరకు, పెంబర్తి నుండి ఛాగల్లు, చిన్నపెండ్యాల, కరుణాపురం, స్టేషన్‌ఘన్‌పూర్, పల్లగుట్ట, రాఘవాపూర్ తదితర ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం స్పీడ్ బ్రేకర్లను, జీబ్రా క్రాసింగ్‌లను, సైన్ బోర్డులను, సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హైవేలపై ఉన్న యుటర్న్‌లను మాత్రమే ప్రజలు ఉపయోగించుకోవాలని, ట్రాఫిక్ రూల్స్‌ను పక్కాగా పాటించే విధంగా ఆర్టీసి డ్రైవర్లకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్డు వెంబడి ఇబ్బందికరంగా ఉన్న ముండ్ల పొద చెట్లను తొలగించాలని పంచాయతీరాజ్ శాఖను, రోడ్లపై ఉన్న చెక్ డ్యాంలను, చిన్న కల్వర్టులకు మరమ్మత్తులు చేయాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నేషనల్ హై వే ఈఈ విద్యాసాగర్, ఆర్అండ్‌బి ఈఈ హుస్సేన్, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ డిసిపి రఘుచందర్, దేవేందర్‌రెడ్డి, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ రజిత, ఆర్టీసి డిఎం జోత్స్న, పంచాయతీ రాజ్ డిఇ నేషనల్ హైవే కన్సల్టెంట్, 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అయ్యా కేసీఆర్ మా సమస్యలు పరిష్కరించండి

వీవోఏల సంఘం మండలాధ్యక్షుడు హనుమంతు

నవతెలంగాణ-నెల్లికుదురు

అయ్యా కేసీఆర్ కనికరించి మా సమస్యల పరిష్కరించండి అంటూ వీఓఎల సంఘం మండల అధ్యక్షుడు గుగులోతు హనుమంతు, సమ్మె ఇన్చార్జి నిమ్మకంటే ఏందిరా, పిఏపి నిర్మల మంజుల ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని వివోఏల సమ్మె బుధవారం నాటికి 31 వ రోజు చేరుకున్న సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక రకాలైన సంక్షేమ పథకాలను గ్రామాలలో విజయవంతం చేసేందుకు వివోఏల పాత్ర కీలకమన్నారు. వివోలను గుర్తించడంలో ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తుందో అర్థం కావడంలేదన్నారు. సమాన పనికి సమాన వేతనం లెక్క ప్రకారం ఒక్కొక్క వివోకు 26 వేల రూపాయల వేతనాలు ఇవ్వాలని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వివోఎల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, లేనియెడల మాకు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరిని, మహిళ సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, ఉష, రాము, అశోక్, యాకన్న, లింగన్న, రమేష్, సెల్మాన్, సుమతి, స్వప్న, నసిహతు బేగం, హైమావతి, సరిత, ఉష, ఉపేందర్ పాల్గొన్నారు.

ఆదివాసీల హక్కుల కై పోరాడుదాం



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కొత్తగూడెం, కారుకొండ, కంబాలపల్లి, లక్ష్మీపురం, మిర్యాలపెంట, నర్సాపురం, కొత్తగుంపు తదితర గ్రామాలలో బుధవారం అఖిల భారత ఆదివాసి సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికలను ఆవిష్కరిస్తూ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ జిల్లా నాయకులు (మాజీ జెడ్పిటిసి) పూనెం బిక్షం మాట్లాడుతూ ఈనెల 21న విశాఖలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం(బిర్సాముండా హాల్) డాబా గార్డెన్స్‌లో జరుగు అఖిల భారత ఆదివాసీ సదస్సులో అధిక సంఖ్యలో ఆదివాసులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొడుగు వెంకన్న, కుంజ పుల్లన్న, పడిగ సురేష్, రామ్మూర్తి, బచ్చలి మోహన్ రావు, పాయం రాములు, చిన్న స్వామి, పూణెం భాస్కర్, చింత రవి, చాపల లక్ష్మయ్య, ఈసం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులంతా ఐక్యంగా ఉండాలి : బండా ప్రకాష్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ముదిరాజులంతా ఐక్యంగా ఉండాలని ఎమ్మెల్సీ, శాసన మండలి చైర్మన్, ముదిరాజ్ రాష్ట్రఅధ్యక్షుడు బండా ప్రకాష్ ఆకాంక్షించారు. బుధవారం మండలంలోని శివునిపల్లిలో ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర యువజన సంఘం కార్యదర్శి గోరంట్ల యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పల్లెబోయిన అశోక్, గుండ్లపల్లి శ్రీను, రాష్ట్ర యువత అధ్యక్షులు జగన్, వరంగల్ ఉమ్మడి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ బుస్స మల్లేశం, జిల్లా డైరెక్టర్ నీల రాజు, జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య, జిల్లా కార్యదర్శి బూర్ల శంకర్, శివుని పల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘ కార్యదర్శి చెన్నూరి వెంకటేశ్వర్లు ముదిరాజ్, గుడి కమిటీ అధ్యక్షులు నీల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సంకెళ్ళ రవి, కార్యదర్శి కొండ వేణు, సభ్యులు గోరంటల మధు, పిట్టల సుమన్, పిట్టల శంకర్, వెయ్యి సోమయ్య, బూర్ల తిరుపతి, మ్యాడబోయిన సమ్మయ్య, ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటి సభ్యులు సాంబ రాజు, సురేష్, కుమార్, అజయ్, అనిల్, శ్రీకాంత్, రమేష్, రాకేష్, సిద్దు, శివలింగం, తిరుపతి, రాజశేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ భాష నేర్చుకోవడం ఇప్పుడెంతో అవసరం

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఇంగ్లీష్ భాష ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో అందరికీ ఎంతో అవసరమైన భాషని, ముఖ్యంగా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు అందిపుచ్చుకునేలా దోహదం చేస్తుందని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని శివునిపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా శాఖ, పూలే అధ్యయన వేదిక జనగామ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ అధ్యక్షత వహించగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ వారం రోజుల పాటు నిర్వహించబడే ఈ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, 6 నుండి10తరగతుల విద్యార్థులు ఇంగ్లీష్ భాష మాట్లాడడం అలవాటుగా చేసుకోవడంలో ఈ తరగతులు ఉపయోగపడుతాయన్నారు. జిల్లా అధ్యక్షుడు పిచ్చెట్టి చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ ఈ రెండు సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ ఈ తరగతులు ఈ నెల 23 వరకు జరుగుతాయని, నిపుణులైన ఇంగ్లీష్ అధ్యాపకులతో నిర్వహించబడుతాయన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి తాడూరి సుధాకర్, తరగతుల ఇంచార్జి, జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ తోట వెంకటేశ్వర్లు, కోర్సు డైరెక్టర్లు గుండె కనకయ్య, ఆవుల అమర్ నాథ్, జిలా కార్యదర్శులు చిక్కుడు శ్రీనివాస్, మాడిశెట్టి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గ్రామాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, ప్రభుత్వ లక్ష్య సాధనలో ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేక పారిశుద్య పనులను గ్రామ స్థాయిలో విజయవంతం చేయాలని కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. బుధవారం ఆయన జిల్లా అధికారులతో కలిసి రఘునాథపల్లి, లింగాలఘణపురం, కొడకండ్ల మండలాల్లో పర్యటించారు. నేటి నుండి 23 తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాల నిర్వహణ పట్ల జాగ్రత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన కొడకండ్ల మండల పంచాయతీ అధికారి ఇందిర, రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామ కార్యదర్శి కె.జ్యోతి, లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెం గ్రామ కార్యదర్శి సాయికుమార్‌లు విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించినందున మెమోలు జారీ చేయాలని జిల్లా పంచాయతీ అధికారి రంగాచారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో హసీం, పలువురు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.


పటేల్‌గూడెంలో...

లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెం గ్రామంలోని పారిశుద్య పనులను అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తనిఖీ చేశారు. కార్యాలయంలో విధుల పట్ల అలసత్వం వహించొద్దని, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. నర్సరీలోని మొక్కల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పనులు చేపడుతూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. గ్రామ స్థాయిలో గ్రామ కార్యదర్శి విధి నిర్వహణ సరిగా ఉండాలన్నారు.

7,8,9 తేదీల్లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్...

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ఉచిత చేప, రొయ్య పిల్లల పంపిణీ చేపట్టడంతో జిల్లాలో చేపల, రొయ్యల దిగుబడి విపరీతంగా పెరిగినందున మృగశిర కార్తె సందర్భంగా ఈ నెల 7,8,9 తేదీల్లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అధ్యక్షతన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి నాగులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ పక్కనే ఉన్న ఎస్ఎంఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసే కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, శాసన సభ్యులు ముత్తిరెడ్డి, యాదగిరిరెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్యలు పాల్గొంటారని పేర్కొన్నారు. పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జీపీ నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని శివునిపల్లి గ్రామ పంచాయితీలో గతంలో జరిగిన నిధుల దుర్వినియోగంపై విచారణ తగు చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు బూర్ల విష్ణు డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించిన కాలంలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, రికార్డులన్నీ తప్పుల తడకగా మార్చి ఇష్టారీతిన వ్యవహరించారని ఆరోపించారు. ప్రస్తుతం ఐనవోలు మండల కేంద్రంలో ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. శివునిపల్లిలో జియో నెట్‌వర్క్ కంపనీ కేబుల్ ఏర్పాటు కొరకు జీపీ అనుమతి కోసం 2019లో రూ. 7లక్షల28వేల 560లను డీడీ రూపములో ఇచ్చారని తెలిపారు. కాగా ఏలాంటి చలానా కూడా జీపీ ఖాతాలో జమచేసినట్లు లేదని, తన స్వంతానికి వాడుకున్నాడని అన్నారు. తక్షణమే తనుచేసిన అవినీతి అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించండి

మున్సిపల్ కమిషనర్ సింగారం కుమార్‌కు వినతి



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ కేంద్రంలోని డివైడర్లలో నాటిన కోనో కార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీసెస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా డివిజన్ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక మున్సిపల్ కేంద్రంలో కమిషనర్ సింగారపు కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కోనోకార్పస్ చెట్ల వలన అనేక నష్టాలు ఉన్నాయని, వీటిని తొలగించాలని ఆయన కోరారు. ఈ చెట్ల గాలి పీల్చిన వారికి శ్వాసకోశ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ప్రజలకు హాని తలపెట్టే ఈ చెట్లను తొలగించి వేరే చెట్లను నాటించాలని ఆయన కోరారు. దీనికి మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ నరుకుటి రామారావు, డివిజన్ కన్స్యూమర్ కమిటీ అధ్యక్షులు సతీష్, మండల కమిటీ సభ్యులు యాకమల్లు, తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత ఆదివాసీ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో ఈ నెల 21న విశాఖపట్నంలో జరుగు ఆదివాసీ జాతీయ సదస్సు పోస్టర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ ఆదివాసీలు భారతదేశంలో 11 కోట్లకు పైగా ఉన్నారు. దేశ జనాభాలో వీరి వాటా తొమ్మిది శాతంగా ఉంది. తరతరాల ఆర్థిక దోపిడీ సామాజిక నించివేత అభివృద్ధి నిరాకరణకు వీరంతా గురవుతున్నారు. తీవ్రమైన పేదరికం, వెనుకబాటుతనంతో పాటు నిర్లక్ష్యానికి, సామాజిక అణచివేత అణిచివేతకు, అభివృద్ధి నిరాకరణకు గత నుండి ఇప్పటివరకు పాలకవర్గాలన్నీ గురిచేశాయి. భూస్వామ్య వ్యవస్థలో రాజులు,భూస్వాములు ఆదివాసీలను తీవ్రమైన అణచివేతకు గురి చేశారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉన్న మూల వాసులైన ఆదివాసి ప్రజలను సంఘటితం చేసి పాలక పాలకులను అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టడానికి ఈనెల 21న విశాఖపట్నంలో జరుగు జాతీయ సదస్సును అంతం చేయాలని మండల వెంకన్న కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ లింగ్యా, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అనసూర్య, అరుణోదయ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ చిట్టిమల్ల అశోక్, సజ్జనం సరస్వతి, పిన్నోజు చంద్రమౌళి పాల్గొన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన కేసముద్రం విలేజ్ గ్రామంలో చోటు చేసుకుంది. కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన యువకుడు కందుకూరి శంకర్ చారి వయస్సు (29) ఓ ప్రముఖ గ్రానైట్ కంపెనీలో హిటాచి ఆపరేటర్‌గా గత పది సంవత్సరాల నుండి ఉద్యోగం నిర్వహిస్తున్నారు. శంకర్ ఉదయాన్నే నిద్ర లేవగానే తొలుత కొంచెం చాతిలో నొప్పి వస్తుందని వరంగల్‌లోని ప్రముఖ ఆసుపత్రికి ఆరోగ్య పరీక్షల నిమిత్తం వెళ్లగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ఈ విషయం తెలిసిన తన భార్య గుండెలు పగిలేలా బోరున విలపించారు. వచ్చిరాని మాటలతో నిహాన్ మా నాన్న ఎక్కడికి పోయాడు అని అడుగుతుంటే అక్కడ ఉన్న వాళ్ళ గుండెలు పిండేశాయి. ఆ చిన్నారి నిహాన్‌కు సమాధానం చెప్పటం ఎవరి తరం కాలేదు. తన తండ్రి చనిపోయాడు అని చెప్పిన అర్థం కాని వయసు ఇక ఆ చిన్నారి నిహాన్ కు దారి చూపించే తండ్రి నీ ఆ దేవుడు తీసుకెళ్లి చాలా పెద్ద అన్యాయం చేసిండు ఆ భగవంతుడు, ఇక ఆ కుటుంబాన్ని అన్ని విధాల కాపాడాలని ప్రజలు ఆ భగవంతున్ని వేడుకుంటున్నారు.

ట్రాక్టర్ పై తరలిస్తున్న గడ్డి దగ్ధం



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ట్రాక్టర్ పై పశుగ్రాసం తరలిస్తున్న క్రమంలో విద్యుత్ వైర్లు తగిలి అగ్నికి గడ్డి దగ్ధమైన ఘటన బుధవారం మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొమ్మనపల్లి తండా పంచాయతీ పరిధిలోని భూక్య తండాకు చెందిన భూక్య బాసు పశువుల మేత కోసం తన పొలంలోని ఎండు గడ్డిని ట్రాక్టర్ పై తరలిస్తుండగా తండాలో విద్యుత్ తీగలు తగిలి మంటలు అంటుకున్నాయి. అప్రమత్తమైన డ్రైవర్ తండావాసుల సహకారంతో ట్రాక్టర్ ఇంజన్‌కు, డబ్బాకు పొడవాటి తాడు కట్టి ట్రాక్టర్‌ను తండా పొలిమెరలో నిలిపారు. మంటల ధాటికి గడ్డితోపాటు ట్రాక్టర్ డబ్బా కాలిపోయింది. దగ్ధమవుతున్న గడ్డిని, ట్రాక్టర్‌లో చెలరేగుతున్న మంటలను తండావాసులు నీళ్లు చల్లి ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రాణ నష్టం తప్పింది. ట్రాక్టర్‌లోని 250 మోపుల గడ్డి ఆహుతైందని, పశుగ్రాసం, ట్రాక్టర్ డబ్బా కాలిపోవడంతో రూ.50 వేల మేర నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు. తండాలో వైర్లు కిందకు వేలాడుతూ ఉన్నా పట్టించుకునే నాథుడే లేడని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాపోయారు.

రఘునాథ్‌పల్లి జీపీకి వైకుంఠ స్వర్గ రథం

నవతెలంగాణ-రఘునాథపల్లి

రఘునాథపల్లి గ్రామపంచాయతీకి గ్రామానికి చెందిన కళ్యాణి రాజేందర్ శ్యాంశెట్టి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వైకుంఠ స్వర్గ రథం అందజేశారు. బుధవారం జీపీ వద్ద అధికారులు, గ్రామ పెద్దల సమక్షంలో సర్పంచ్ పోకల శివకుమార్‌కు సంబధిత పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వాహనదాత కళ్యాణి రాజేందర్ మాట్లాడుతూ గ్రామస్తులకు వైకుంఠ రథం ఉపయోగపడుతుందని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బొల్లం మణికంఠ, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు కూరెళ్ళ ఉపేందర్, ఎంపీడీవో ఎండి హసీం, ఎంపిఓ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ రమేష్, శ్రీను, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అందుబాటులో ఏటీఎం సేవలు



నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో హిటాచి కంపెనీ వారు ఏటీఎంను ఏర్పాటు చేయగా నడికూడ సర్పంచ్ ఊర రవీందర్‌రావు ప్రారంభించారు. మండల కేంద్రంలో బ్యాంకింగ్, ఏటీఎం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, హిటాచి కంపెనీ వారు నూతనంగా ఏర్పడిన మండల కేంద్రం నడికూడలో ఏటీఎం ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. ప్రజలందరూ ఏటీఎం సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చందు, నాయకులు తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు, సంఘుని వేణు, ప్రభాకర్ రావు, కొనిశెట్టి మునిందర్, నాగమల్ల ప్రణయ్, ఫణీంద్ర, శ్రీధర్, అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత



నవతెలంగాణ-ఎల్కతుర్తి

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై జకుల పరమేష్ తెలిపారు ఆయన తెలిపిన వివరాల మేరకు బుధవారం ఉదయం 8 గంటలకు తిమ్మాపూర్‌లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం మేరకు ఎల్కతుర్తి పోలీస్ తిమ్మాపూర్ గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహించగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండుట్రాక్టర్లు సీజ్ చేసి డ్రైవర్లు ఎరుకలి సాంబయ్య , సల్వాల బిక్షపతిలపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. ఆయన వెంట ఏఎస్ఐ నరసింహారెడ్డి ఉన్నారు.

అంబరాన్నంటిన క్రీడోత్సవాల సంబరాలు

పోటీల్లో అధిక సంఖ్యలో పాల్గొన్న యువతీ, యువకులు



నవతెలంగాణ-రాయపర్తి

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ క్రీడలు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు నిర్వహించగా బుధవారం ముగిశాయి. మండల కేంద్రం శివారులోని రాయపర్తి క్రీడా ప్రాంగణం, తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల ఆశ్రమ పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలకు మండలంలోని వివిధగ్రామాల నుంచి ఉత్సాహవంతులైన క్రీడాకా రులు యువత, యువకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పోటీలో పాల్గొన్నారు. మండల ప్రజాప్రతినిధులు, అధికారులు క్రీడా నిర్వహణను పర్యవేక్షించారు. క్రీడాకారులకు త్రాగునీరు, మధ్యాహ్నం భోజనంవంటి సౌకర్యాలు కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చాటేందుకు ఇది ఒక సువర్ణ అవకాశమని తెలిపారు. యువతీ యువకులు క్రీడారంగంలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడలు ఎంతో మంది క్రీడాకారుల జీవితాల్లో వెలుగులు నింపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అధిక సంఖ్యలో క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. అనంతరం ముగింపు సభ ఏర్పాటు చేసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ సదన్‌కుమార్, జెడ్పీటీసీ రంగుకుమార్, తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపీడీఓ గుగులోత్ కిషన్ నాయక్, ఎస్సై బండారి రాజు, ఎంఈఓ రంగయ్య, ఎంపీఓ తుల రాంమ్మోహన్, ఏపీఓ కుమార్, ఏపీఎం అశోక్, నోడల్ ఆఫీసర్ గారె కష్ణమూర్తి, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, సర్పంచులు గారె నర్సయ్య, గోవర్ధన్‌రెడ్డి, సూదులు దేవేందర్, సుమతి యాదవ రెడ్డి, నలమాస సారయ్య, చెడుపాక కుమారస్వామి, సజ్జన్, ఎంపీటీసీ ఐత రాంచందర్, రైతు బంధు మండల కో-ఆర్డినేటర్ సురేందర్‌రావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన డీసీపీ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈస్ట్ జోన్ డిసిపి ఎంఏ బారి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడారు. మిల్లర్లు ఎంత మొత్తం తరుగు తీస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఐకేపీ కేంద్రంలో సైతం రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేయాలని సూచించారు. ఆయన వెంట సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై జక్కుల పరమేష్, ఐకేపీ ఏపీఎం రవీందర్, మహిళా సంఘం నాయకురాలు కవిత, తదితరులున్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా రమణాచారి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీని బుధవారం మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సలేంద్ర రవీంద్రచారి, కార్యదర్శి వినుకొండ సురేంద్ర చారి, కోశాధికారి ఆత్మకూరు చంద్ర మూర్తి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగాఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షులుగా యజ్ఞం రమణాచారి, కార్య దర్శిగా పూర్ణచారి, కోశాధికారిగా గజ్జెల రాజేశ్వరరావు లను ఎన్నుకున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన గ్రామ మండల నాయకులకు రమణాచారి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి



నవతెలంగాణ-శాయంపేట

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి అన్నారు. శాయంపేట గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం పారిశుద్ధంపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించగా, బీసీ కాలనీలో మల్టీపర్పస్ వర్కర్లతో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు. వాటర్‌ట్యాంక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో, రోడ్ల కిరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. పారిశుధ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత తవ్వించుకోవాలని, మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, ఇంటి చుట్టుపక్కల చెత్తాచెదారం, నీరునిల్వ లేకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దీంతో ఎలాంటి వ్యాధులు దరిచేరవని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, ఉపసర్పంచ్ సుమన్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సంగెం : ప్రభుత్వ ఆదేశానుసారం ఈ నెల17నుంచి 23వరకు గ్రామ పంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య పనులను చేపడుతున్నట్టు స్థానిక సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు గ్రామంలో ప్రతిరోజు రోడ్లు శుభ్రపరచడం, గుంతలలో నీరు నిల్వ ఉండకుండా పూడ్చివేయడం,పిచ్చిమొక్కల తొలగింపు, మురుగునీటి కాలువల శుభ్రపరచడం వంటి అన్ని పారిశుధ్య పనులు చేయడం ప్రారంభించడం జరిగిందన్నారు. వివిధ కార్యాలయాలకు వెళ్లి ప్రధాన రోడ్లు, పాఠశాలలు, అంగన్వాడీలు, ఆరోగ్య కేంద్రాలు, మార్కెట్లు, బస్ స్టాప్, వివిధ ఆఫీసుల వద్ద క్రమం తప్పకుండా పరిశుభ్రంగా ఉంచాలని నిర్ణయిం చడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది ప్రత్యేక కూలీలను ఏర్పాటు చేసి ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని తెలిపా రు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్,గ్రామపంచాయతీ సిబ్బంది, పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారులు గోనెల అశోక్ గత కొన్నిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మరణించారు. బుధవారం అశోక్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ నడికూడ మం డల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సంగాని వేణు, గోనెల శరత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి తిరుగుపండుగ



నవతెలంగాణ-వేలేరు

మంగళవారం సర్పంచ్ కాయిత మాధవరెడ్డి సూచనల మేరకు వేలేరు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి-భూలక్ష్మి (బొడ్రాయి) పోచమ్మ, దుర్గమ్మ దేవాలయల వద్ద తిరుగుపండుగ మహోత్సవంలో భాగంగా ఘటం కుండఎత్తుకొని ఊరేగింపులో ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ పాల్గొన్నాడు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సంధ్య జ్యోతి, వార్డుసభ్యులు బైరి అనిల్, అత్తెన రాజేందర్, జీపీ పాలకవర్గ సభ్యులు, గౌడసంఘం పెద్దలు బైరి కుమార్, బొల్లికొండ రాజు, మాడిశెట్టి సంప త్ వెన్నం సంతోష్ రెడ్డి, వడ్లకొండ రమేష్, గుండు బిక్షపతి, గుండుశంకర్, కూర పాటి ప్రభాకర్, లక్ష్మీనారాయణ, కులసంఘాల పెద్దలు, మహిళలు, ప్రజలు పెద్దఎత్తున బొడ్రాయి ఊరేగింపులో పాల్గొన్నారు.

కొనుగోలు వ్యవస్థను పటిష్టం చేయాలి

టీపీసీసీ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ ఎస్.అన్వేష్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రైతులకు సహాయం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని రైతులను ఆదుకుని కనీస మద్దతు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని టీపీసీసీ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ ఎస్.అన్వేష్‌రెడ్డి అన్నారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతులకు సహాయం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని రైతులను ఆదుకొని కనీసమద్దతు ధర కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి. రైతాంగం ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని దుయ్యబట్టారు. తీవ్రంగా నష్టపోయిన రైతులకు భరోసా ఎక్కడ ? కొనుగోలు కేంద్రాల్లో తూకంవేసిన ధాన్యాన్ని రైస్‌మిల్లులకు వచ్చిన తరువాత తాలుపేరుతో తరుగు తీయకూడదని కానీధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు భరోసా ఇవ్వలేకపోతున్నాయన్నారు. యాసంగిలో ఆరుగాలం కష్టపడి వరిపండించిన అన్నదాతలను మిల్లర్లు, దళారులు యధేచ్ఛగా దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతన్న సమస్యలను పక్కదారిన పట్టించడం కోసం అనేక రకాలైన ఎత్తుగడలు చేస్తుకుంటూ అసలు వ్యవసాయానికి సంబంధం లేని శాఖలతో లాఅండ్ఆర్డర్ చూసే పోలీస్‌శాఖతో వరంగల్‌లో రైతు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. హనకొండలో నకిలీ విత్తనాల అమ్మే వారిపై ఎన్ని కేసులు పెట్టారు ? తరుగు పేరు మీద 10కిలోలు కట్ చేస్తున్నటువంటి అధికారులు పాలక పార్టీ మీద మరి ఎన్నికేసులు పెట్టారో స్పష్టంచేయాలన్నారు. ఇంకో పక్షంరోజుల్లో వర్షాలుపడే అవకాశం ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు కూడా పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలే దు. 80 లక్షల క్వింటాల్ ప్రభుత్వం కొనుగోలు చేయా ల్సి ఉండగా ఇప్పటి వరకు కొనుగోలు చేసింది కేవ లం 20 లక్షల క్వింటాలు మాత్రమేనన్నారు. పభుత్వం కావాలనే దళారులను బ్రతికించడానికే పంట కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. తరుగు పేరుమీద జరుగుతున్న దోపిడీని అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

ఈ సమావేశంలో కార్పోరేటర్ తోట వెంకటేశ్వర్లు, పరకాల నియోజకవర్గ బాధ్యులు ఇనగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షరాలు బంక సరళ, పులిరాజు, పల్లకొండ సతీష్, చాడ కొమురా రెడ్డి, బొంత సారంగం, మాడిశెట్టి సతీష్, మాడిశెట్టి రాజ్‌కుమార్, తడక సుమన్ గౌడ్, వల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణను కలిసిన నేతలు







నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా నూతనంగా ఎన్నికైన ఎర్రబెల్లి స్వర్ణను బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కలిసి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు అందరం కలిసి కట్టుగా పనిచేద్దామని నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీటౌన్‌పార్టీ అధ్యక్షులు కట్ల శ్రీనివాసరావు, స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గొట్టుముక్కుల రమాకాంత్ రెడ్డి, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి, సుంచురవీందర్, హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడిపాక గణేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అశోక్, స్టేట్ ఓబీసీ సెల్ కో-ఆర్డినేటర్ సందుపట్ల ధనరాజ్, కార్పొరేటర్ బైరివరలక్ష్మి, లింగమూర్తి, వస్కుల శంకర్, పులిమారు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కాశిబుగ్గ : కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన నగర మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణను బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన మహ్మద్ ఆయుబ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయుబ్ మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకురాలు ఎర్రబెల్లి స్వర్ణను డీసీసీ అధ్యక్షురాలిగా ఎంపిక చేయడంపట్ల వర్షం వ్యక్తం చేశారు. నూతన అధ్యక్షురాలు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జన్ను రవి, గొల్లన రవి, కోదాటి అనిల్, జన్ను ఆదాం, గిన్నారం రాజు, జన్ను జీవన్, వేణు, మహమూద్, సాబీర్, ఎస్ కె.పాషా, దినేష్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : వరంగల్ జిల్లా డీసీసీ ప్రెసిడెంట్‌గా నూతనంగా ఎన్నికైన వర్ధన్నపేట కు చెందిన ఎర్రబెల్లి స్వర్ణ-వరద రాజేశ్వర్‌రావులను బుధవారం ఎస్సీ సెల్‌రాష్ట్రఅధ్యక్షురాలు,రిటైర్డ్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కూరాకుల భారతి, నియోజక వర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మయాదవ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఎర్రబెల్లి వరద రాజేశ్వర్‌రావు జన్మదినం సందర్భంగా వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు.వర్ధన్నపేట లో కాంగ్రెస్‌పార్టీకి పూర్వవైభవంరాబోతుందని అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

యువత గొప్ప క్రీడాకారులుగా రాణించాలి : ఎంపీపీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

యువత గొప్ప క్రీడాకారులుగా రాణించాలని ఎంపీపీ కేతపాక సునితరాజు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర/బాలికల పాఠశాల ఆవరణలో గత మూడురోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్-2023 క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చివరి రోజు బుధవారం ఆయా క్రీడా పోటీలలో ప్రతిభకనబర్చిన క్రీడాజట్లకు అధికారులు, ప్రజాప్రతినిధులు మెడల్స్, సర్టిఫికెట్లు, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఈ నెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించిన క్రీడా పోటీలలో వాలీబాల్ పురుషుల క్రీడా పోటీలలో దేవన్నపేట జట్టువిన్నర్స్‌గా, అనంతసాగర్ జట్టు రన్నర్స్‌గా నిలిచినట్లు ప్రకటించారు. అలాగే కబడ్డీ పురుషుల క్రీడా పోటీలలో భీమారం జట్టు విన్నర్స్‌గా అర్వపల్లి జట్టు రన్నర్స్‌గా నిలిచినట్లు తెలిపారు. కబడ్డీ మహిళా క్రీడా పోటీలలో నాగారం జట్టు విన్నర్స్‌గా, భీమారం జట్టు రన్నర్స్‌గా, అథ్లెటిక్స్‌లో దేవన్నపేటకు చెందిన క్రీడాకారుడు బి.సుందర్ చాంపియన్‌షిప్‌గా ప్రకటించారు.

ఈ సందర్భంగా విజేతలకు ఎంపీపీ కేతపాక సునీతరాజు, సీఎం కప్-2023 క్రీడల కమిటీ చైర్మన్, జెడ్పీటీసీ రేణికుంట్ల సునీతప్రసాద్ చేతుల మీదుగా బహుతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బండి నాగేశ్వర్‌రావు, ఎంపీడీఓ రామక్రిష్ణ, ఎంపీఓ రవిబాబు, హెచ్‌ఎం కుమార్, ఏపీఓ విజయలక్ష్మీ, ఏపీఎం ఆకుల ప్రభాకర్, వ్యాయామ ఉపాధ్యాయురాలు కమలకుమారి, సర్పంచ్‌లఫోరం మండల అధ్యక్షుడు పెసరు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వర్‌రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మొంటె అరుణ్‌కుమార్, తగరం చిరంజీవి, పెద్ది మల్లారెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఏపిఎం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : యువత సమయాన్ని వధా చేయకుండా పట్టుదలతో క్రీడా రంగంలో ముందుకు వెళ్లాలని, క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎస్ఐ ప్రసాద్ అన్నారు.ఆత్మకూర్ మండలం లో గత మూడు రోజులు గా జరిగిన సి.ఎం కప్ క్రీడలు బుధవారం జెడ్పీఎస్ఎస్ స్కూల్ గ్రౌండ్ లో ఘనంగా ముగిసాయి. వాలీబాల్ ఆటలో విన్నర్,రన్నర్ గా నిలిచిన నీరుకుళ్ల, హౌసెబూజుర్గ్ , కబడ్డీ లో విన్నర్, రన్నర్‌గా నిలిచిన హౌసెబూజుర్గ్, నీరుకుళ్ల జట్టు సభ్యులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆత్మకూర్ ఎంపిపి సుమలత మెడల్స్ అందచేశారు. సర్టిఫికెట్లను జెడ్పీటీసీ రాధిక, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,తహశీల్దార్ సురేష్ కుమార్, అందచేశారు. ఇంచార్జి డిఎల్పీఓ భాస్కర్,ఎంపీఓ చేతన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన క్రీడా పోటీలు ముగింపు ఉత్సవాలు బుధవారం కర్నూల్ కాన్వెంట్ పాఠశాలలో జరిగాయి. డీసీపీ ఎంఏ.భారీ, తహశీల్దార్ గుజ్జుల రవీందర్‌రెడ్డి, ఎంపీపీ మేకల స్వప్నలు పాల్గొన్నారు. గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి కొమ్మిడి నిరంజన్ రెడ్డి ,ఎంపీడీవో తూర్పాటి సునీత ,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారిరాజు, పిఈటి బాలమురళీకృష్ణ నేషనల్ కబడ్డీ ప్లేయర్ పోలినేని రాజేశ్వరరావు, గోలి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : సిఎంకప్ 2023 క్రీడోత్సావాలలో భాగంగా పర్వతగిరి లో బుధవారం నాటికి మండల స్థాయి క్రీడా పోటీలు దిగ్విజయంగా పూర్తయ్యాయి. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్‌లో ప్రథమ, ద్వితీయ బహుమతి పొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు, మెడల్స్ ను అందజేశారు. క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో జిల్లా, రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలునావత్ కమల, జెడ్పీకోఆప్షన్ సభ్యులు మహమ్మద్ సర్వర్, ఎంపీటీసీ మాడుగుల రాజు,తహసిల్దార్ కోమి అజ్మీరా,ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్, ఎంపీ ఓ పాక శ్రీనివాస్, నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, ఎస్సై దేవేందర్,అయినవోలు దేవాలయ కమిటీ డైరెక్టర్ సాయిలు, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.









నడికూడ : మండల కేంద్రంలోని సీఎం కప్ క్రీడలను స్థానిక ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం నుండి క్రీడలు నిర్వహించి బుధవారం రోజు క్రీడల్లో విజేతలకు పరకాల ఏసీపీ శివరామయ్య చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కబడ్డి మొదటి బహుమతి నర్సక్కపల్లి, రెండవ బహుమతి కంఠాత్మకూర్, ఖోఖో మొదటి బహుమతి నడికూడ, రెండవ బహుమతి నార్లపూర్, వాలీబాల్ మొదటి బహుమతి చర్లపల్లి, రెండో బహుమతి కంఠాత్మకూర్, షాట్‌పుట్ ముస్తాలపల్లికి చెందిన సురేష్ కుమార్, 400 మీటర్లు పరుగు పందెంలో నర్సక్కపల్లికి చెందిన ఓంప్రకాష్‌లు బహుమతులు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ క్రీడల వలన యువతకు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని నడికుడ మండలంలోని యువత క్రీడలలో ఉత్సాహం చూపారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొడపాక సుమలత, కరుణాకర్, పరకాల సిఐ కిషన్, ఎస్సై శివకష్ణ , ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, గ్రామ సర్పంచ్‌లు, యువకులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉంటేనే చోరీలకు చెక్

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

వ్యక్తిగత అప్రమత్తతతోనే చోరీలను నియంత్రించగలమని వరంగల్ నగర పోలీస్ కమిష నర్ ఏవి.రంగనాథ్ ప్రజలకు పి లుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చోరీలను నియంత్రించడంతో ప్రజలు చోరీ ల బారిన పడకుండా తీసుకోవాల్సి జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ నగర శివారు ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, వివిద కుల సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కాలనీవాసుల పెద్దలతో బుధవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఏవి.రంగనాథ్ పలు సూచనలు చేశారు. చోరీల నియంత్రణలో ప్రజలు సైతం భాగస్వాములు కావాలన్నారు. ఇందుకోసం పోలీసులు తెలిపే సూచనలను పాటించడం ద్వారా ఇండ్లల్లో జరిగే చోరీలకు చెక్ పెట్టవచ్చన్నారు. ముఖ్యంగా వరంగల్, హనుమకొండ, కాజీపేట నగర శివారు ప్రాంతాల్లో చోరీ జరిగేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ చోరీల బారీన పడకుండా కాలనీవాసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అవసరాల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్ళే ముందుగా ఖరీదైన బంగారు ఆభరణాలు, డబ్బును ఇంటిలో భద్రపర్చకుండా బ్యాంక్ లాకర్లో భద్రపర్చుకోవాలన్నారు. ఇంటితోపాటు కాలనీ పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇతరప్రాంతాలకు వెళ్ళేముందుగా తప్పనిసరిగా ఇంటి చుట్టు ప్రక్కల వారికి, పోలీసులకు సమాచారం అందించడం ద్వారా ఆయా ప్రాంతాల్లో పోలీసు పెట్రోలింగ్ నిర్వహించబడుతుందన్నారు.

ముఖ్యంగా ఇంటిప్రధాన తలుపులకు సెంట్రల్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవడం అవసరమన్నారు. ప్రయాణాలు చేసే సమయంలో ఇంటిలో పేపర్, పాల ప్యాకేట్లు వేయవద్దని వారికి సూచించాలన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్ళినప్పుడు ఇంటిలో ఒక వ్యక్తి ఉండే విధంగా జాగ్రత్తపడాలన్నారు. తాళం కనబడకుండా ఇంటి ప్రధానద్వారంకు కర్టెన్లు వేయాలన్నారు. ఇంటిలో లైట్ వేసి వుంచాలన్నారు. చోరీకేవలం రాత్రుల్లో కాదు పగటి సమయాల్లోను జరుగుతాయని ప్రజలు గుర్తించాలన్నారు. ఏదైనా పనిమీద ఇంటి నుండి బయటకు వెళ్ళినప్పుడు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సమావేశంలో 66వ డివిజన్ కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ముదిరాజ్ సంఘం నాయకుడు శీలం పృథ్విరాజ్, ఆటో యూనియన్ నాయకులు జన్ను కిషన్, పోతరాజు సురెందర్, డీసీపీలు మురళీధర్, కరుణాకర్, అబ్దుల్ బారీ, ఏసీపీలు శ్రీనివాస్, తిరుమల్, దేవిడ్‌రాజు ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, ఏఎస్సైలు, పోలీసు సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీల నేతలు, కుల సంఘాల పెద్దలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-శాయంపేట

రైతులు పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయడానికి గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని వైస్ఎంపీపీ రాంశెట్టి లతాలక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని సూర్యనాయక్ తండాలో ఓడీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైస్ ఎంపీపీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్య దళారీ వ్యవస్థ నుండి రైతులను కాపాడడానికి ప్రభుత్వం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, సీ గ్రేడ్ ధాన్యానికి రూ. 2040 మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. రైతులు పండించిన పంటని కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తున్న సీఎం కేసీఆర్ కు రాబోయే ఎన్నికల్లో రైతులు అండగా ఉండాలని తెలిపారు. సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, ఉచిత కరెంటు, పంట నష్టపరిహారం చెల్లిస్తూ రైతాంగాన్ని ఆదుకుంటున్నారని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భూక్య రమేష్, ఉపసర్పంచ్ మాలోతు వక్రమ్, పార్టీ అధ్యక్షుడు లావుడ్యా రవీందర్, మాజీ ఎంపీటీసీ జరుపలరెడ్డినాయక్, గంగిరేణి గూడెం సర్పంచ్ శానం మంజుల పరమేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

జీఎస్ఆర్ పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన సాంబారి వినోద్ కుమార్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. బుధవారం బాధిత కుటుంబాన్ని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు సందర్శించి వినోద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి నిమ్మల రమేష్, ఉపసర్పంచ్ కుక్కల భిక్షపతి, నాయకులు బండారి పైడి, తదితరులు పాల్గొన్నారు.

మానవీయ విలువలు పెరగాలి



నవతెలంగాణ-హన్మకొండ

సమాజంలో తోటి వ్యక్తులు కష్టకాలంలో ఉన్నప్పుడు వారిని ఆదుకోవాలని ఆకాంక్ష పెరగాలని ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ అన్నారు. హనుమ కొండ జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నక్కలగుట్టలోని హరిత కాకతీయ లో జరు గుతున్న యోగా శిక్షణ శిబిరంలో భాగంగా బుధవారం హరిత యోగ సాధకులు, ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏషియన్ శ్రీదేవి మాల్ పక్కనే ఉన్న అంబేద్కర్ బస్తీలోనీ కుటుంబాలకి దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హరిత యోగ సాధకులు, ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి, ఫౌం డేషన్ సభ్యులు పాల్గొన్నారు.

గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకాంతం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన పట్టాపురం ఏకాంతంను బుధవారం హైదరాబాదులోని తెలం గాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్ చేతుల మీదుగా పట్టాపురం ఏకాంతంకు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసినారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళ అశోక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సంజయ్, రాష్ట్రఉపాధ్యక్షులు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు,జేరిపోతుల వెంకన్న, తెలంగాణ గౌడ సంఘం మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు గడ్డమీది అనురాధ, ఉపాధ్యక్షురాలు తిగుల్ల శోభ, పానీయాల మమ త, ప్రజ్వల శైలజ తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు 2వ విడుత కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వనపర్తి గ్రామంలో నిర్వహిస్తుండగా జెడ్పీటీసీగుడి వంశీధర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉంగరాల శ్రీధర్, ఎంపీటీసీ గోలి రాజిరెడ్డి, స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు కామిడీ రాజశేఖర్, కారం కుమార్, గండి దశరథ, వట్టిపల్లి సంపత్ తదితరులు ఉన్నారు.

50 కిలోల బియ్యం అందించిన దశమంత్ రెడ్డి



నవతెలంగాణ-నర్మెట

నర్మెట్ట మండల కేంద్రంలోని నిమ్మకంటి నరసింహులు (60) కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. బుధవారం దశదిన కర్మ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి సహకారంతో 50 కిలోల బియ్యం బిజెపి మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్, బిజెపి నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల రాజు నాయక్, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి శంకరయ్య, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ నరేష్, ప్రభాకర్, రాజు, అంకోజ్ ఆంజనేయులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ విచారణ వేగవంతం చేయాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిరుద్యోగుల ఆశలు అడియాసలు చేస్తూ దేశవ్యాప్తంగా విమర్శలు ఎదుర్కొన్న టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీ ఘటనకు సంబంధించిన విచారణను పారదర్శకంగా ప్రజలకు జవాబు దారీతనంగా పూర్తిచేసి దోషులు ఎంతటివారైనా కఠిన శిక్షలు అమలుపర్చాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కేసముద్రం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈ ఘటనకు సీఎం కేసీఆర్ నైతిక బాధ్యత వహిస్తూ దోషులైన ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకొని తక్షణమే నిరుద్యోగ భృతిని ప్రకటించాలని లేనిపక్షంలో ఉన్నత విద్యావంతులైన తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ యువత రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణ పాఠం చెబుతారన్నారు.

నెల్లుట్ల పరిసరాల పరిశుభ్రతలో సర్పంచ్



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో పరిసరాల పరిశుభ్రతలో సర్పంచ్ స్వరూపరాణిభూపాల్ రెడ్డి స్వయంగా బుధవారం కూలీలతో కలిసి పని చేశారు. క్లీన్ అండ్ గ్రీన్‌లో సిబ్బంది పిచ్చి మొక్కలు తొలగించడం చెత్తను తొలిగించి వీధి రోడ్లు శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కూలీలు ఉన్నారు.

మాంసం విక్రయ యజమానుల సంఘం ఎన్నిక



నవతెలంగాణ-పాలకుర్తి

మేక,గొర్రెల మాంసం విక్రయ యజమానుల సంఘం పాలకుర్తి పట్టణ అధ్యక్షులుగా పెండ్యాల రాములు ప్రధాన కార్యదర్శిగా చిలువేరు గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆ సంఘం సమావేశం చిలువేరు సోమనర్సయ్య అధ్యక్షతన సమావేశం జరగగా నూతనకమిటీ గౌరవ అధ్యక్షులుగా ఆంబోతు రవి, అధ్యక్షులుగా పెండ్యాల రాములు,ప్రధాన కార్యదర్శిగా చిలువేరు గణేష్,కోశాధికారిగా ఎండి.రఫీ, కార్యవర్గ సభ్యులుగా ఎండి.నజీర్, ఎండి. ఖాజా, చిలువేరు సోమనర్సయ్య,కత్తుల కుమార్, జీడి సమ్మయ్య, భాస్కర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైన అయ్యారు.

31వ రోజుకు వీవోఏల సమ్మె

నవతెలంగాణ-గూడూరు

వివోఏలు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష బుధవారం నాటికి 31 వ రోజుకు చేరింది. ఈ సమ్మెలో వీవోఎల మండల అధ్యక్షురాలు దారం శ్రీలత, కార్యదర్శి నాన్నబాల పురుషోత్తం, రాజు, లక్ష్మయ్య, కుమార్, రజిత, సబితా, యకయ్య, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ డ్రైవ్‌లో జైలు శిక్ష, జరిమానా

నవతెలంగాణ-లింగాలఘనపురం

డ్రంక్ డ్రైవ్‌లో జైలు శిక్ష తోపాటు జరిమానా విధించినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండలంలోని నెల్లుట్ల గ్రామ సమీపంలో ఆర్టీసీ కాలనీకి చెందిన కాసాని స్వామి లారీ డ్రైవర్ మద్యం సేవించి వాహనాన్ని నడుపుతుండగా లింగాల ఘనపూర్ ఎస్సై బి.ప్రవీణ్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చెయ్యగా మద్యం తాగినట్లు తేలగా ఆ వ్యక్తిని కోర్టులో ప్రవేశపెట్టగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వెంకటరామ్ నర్సయ్య ఆ వ్యక్తికి 4 రోజుల జైలు శిక్ష, 1000 రూపాయల జరిమానా విధించడం జరిగింది.

బీఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి

బీఆర్ఎస్ పార్టీ బలోపేతం లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ముగిసిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇటీవల ఆలేరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 5వ తరగతి విద్యార్థి తుపాకుల అభిరాం కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్ గ్రామానికి చెందిన విద్యార్థి అభిరాం తన తండ్రి రాజుతో కలిసి యాదగిరిగుట్టలో బంధువుల ఇంటికి వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో వారం క్రితం మరణించాడు. అదే ప్రమాదంలో అతని తండ్రి రాజుకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగాల రేణుక శంకర్, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపిపి భైరగోని యాదగిరి గౌడ్, ఎంపిటిసి స్వరూపం, కరుణాకర్, పెంటయ్య చారి, రాజయ్ కుమార్, పగిడిపల్లి చంద్రమౌళి, ఉదయ్‌కుమార్, మల్లేశం పాల్గొన్నారు.

పెండింగ్‌లో డీసీసీ - చేతులెత్తేసిన పీసీసీ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అందరు అనుకున్న దానికంటే భిన్నంగా అంతా జరిగిపోయింది. ఏమి చేయలేక ఉసూరుమంటూ కార్యకర్తలు నిట్టూర్చారు. ఆధిపత్య పోరులో నాకెందుకనుకుందేమో అధిష్టానం చేతులెత్తేసింది. వెరసి డిసిసి పెండింగ్‌లో పడింది. ఎవరి పంతం వారు నెగ్గించుకున్నారు. సామాన్యులకు దీంతో ఏమి ఒరుగకపోవచ్చు. కానీ అహర్నిశలు పార్టీ జెండాలు మోసిన కార్యకర్తల ఆశలకు శరాఘాతమే. వచ్చే సీజనంతా ఎన్నికల కాలం కావడంతో అన్ని సర్దుకోవడానికి కావల్సినంత సమయం కూడా దక్కాలి కదా. ప్రస్తుతం డిసిసి ఏ వర్గానికి వస్తే ఆ వర్గానికి ఎమ్మెల్యే టికెట్ వస్తుందనే ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఎవరికి దక్కకుండా డిసిసి ఊరిస్తోంది. ఎవరి ఆధిపత్యాన్ని వారు చూపించుకుంటున్నట్లు బయటకు కనిపిస్తున్నా అంతిమంగా నష్టపోయేది మాత్రం కాంగ్రెస్సే అని గుర్తుపెట్టుకోల్సిందే. మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, మాజీ శాసన సభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిల మధ్య వర్గపోరు నేపథ్యంలో అధిష్టానం కూడా డిసిసిని ప్రకటించే ధైర్యం చేయలేకపోతోంది. గతంలో రాష్ట్రంలోని 33 జిల్లాలకు గాను 23 జిల్లాల డిసిసిలను ప్రకటించినప్పుడు కూడా జనగామ డిసిసిని అధిష్టానం ఆపేసిన విషయం తెలిసిందే. మిగతా జిల్లాలతో ప్రకటిస్తారేమోనని ఆశించారు. కాని మంగళవారం రాత్రి 9 జిల్లాల డిసిసిలను ప్రకటించిన పిసిసి జనగామ డిసిసిని మాత్రమే పెండింగ్ పెట్టింది. పక్కనే ఉన్న మహబూబాబాద్, ములుగు, వరంగల్ డిసిసిలను కూడా ప్రకటించడం గమనార్హం. కారణాలేవైనా కావచ్చు కాని డిసిసి పెండింగ్ పడడం కార్యకర్తలను నిరాశపరిచింది.

అంతా ఆశావాహులే...

జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో పని చేస్తున్న పిసిసి సభ్యులంతా డిసిసి పదవిని ఆశిస్తున్న వారే. జనగామ నియోజకవర్గం నుండి పొన్నాల వర్గానికి చెందిన పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మన్‌సాన్‌పల్లి లింగాజీ, మాజీ శాసన సభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రతాప్‌రెడ్డి పేర్లు ప్రధానంగా వినిస్తున్నాయి. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన డాక్టర్ కృష్ణ, సింగపురం ఇందిర, సాంబయ్య, పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన స్థానికంగా వైద్యునిగా పేరున్న పిసిసి సభ్యులు, సీనియర్ నాయకులు డాక్టర్ లక్ష్మినారాయణ నాయక్‌లతో పాటు ఓ ఎన్ఆర్ఐ కూడా డిసిసి ఆశావాహుల జాబితాలో ఉన్నారు. కాని ప్రధానంగా మాత్రం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. ఆయనకు పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మద్దతు, స్థానిక లోక్‌సభ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అండదండలు, అర్ధబలం, అంగబలం, నియోజకవర్గంపై తనదైన మంచి గట్టిపట్టుతో పాటు సామాజికంగా బలమైన ఓటు బ్యాంకు, ఎదుటి పక్షంలో ఆ స్థాయి నాయకులెవరు లేకపోవడం తదితర కారణాలతో డిసిసి ప్రకటన లాంఛనమేనని అంతా భావించారు. కానిఎవరు ఊహించని విధంగా పెండింగ్‌లో పడడం స్థానికంగా పార్టీలో తీవ్రమైన చర్చకు దారి తీసింది.

చిచ్చు రేపిన పీపుల్స్ మార్చ్...

సిఎల్‌పి నాయకులు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాద యాత్ర కాంగ్రెస్ పార్టీకి ఏ పాటి మైలేజ్ ఇచ్చిందో ఏమో కాని జనగామ నియోజకవర్గంలో మాత్రం నష్టమే జరిగిందని కార్యకర్తలు బహిరంగంగానే చెబుతున్నారు. నియోజకవర్గంలోని నర్మెట మండలంలో పాద యాత్ర ప్రవేశించినప్పటి నుండి ఆలేరు నియోజకవర్గంలో ప్రవేశించే వరకు మూడు నాలుగురోజులు ఉద్రిక్తంగానే గడిచింది. పాదయాత్రకు స్వాగతం పలికేందుకు పొన్నాల లక్ష్మయ్య వర్గంతో పాటు కొమ్మూరి ఆధ్వర్యంలో ఆయన అనుచరులు కూడా తరలివెళ్ళారు. అయితే కొమ్మూరి రాక పట్ల పొన్నాల అభ్యంతరం చెప్పడంతో అంతా గందరగోళంగా మారింది. ఒకరినొకరు తోసుకునే వరకు పరిస్థితులు వెళ్ళాయి. సర్ది చెప్పాల్సిన సిఎల్‌పి లీడర్ కూడాచేతులెత్తేశారు.హడావుడిగా పాదయాత్రను ముగించి వెళ్ళిపోయారు. అప్పటి వరకు నివురుగప్పిన నిప్పులా ఉన్న వర్గ పోరు భగ్గుమంది. ప్రశాంతంగా ఉన్న పార్టీలో పాద యాత్ర చిచ్చు రేపిందనే అపవాదును మూటకట్టుకుంది.

వర్గపోరులో పై చేయి ఎవరిదో...

జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మొన్నటి వరకు మూడు వర్గాలుగా చీలిపోయింది. జిల్లా పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్న జంగా రాఘవరెడ్డి తన రాజకీయ భవిష్యత్తును వెతుక్కుంటూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి గౌరవంగా వెళ్ళిపోవడంతో వర్గపోరు కాస్త ద్విముఖంగా మారింది. ఒక వర్గానికి పొన్నాల నాయకత్వం వహిస్తుండగా, కొమ్మూరి ఆధ్వర్యంలో మరో వర్గం పని చేస్తుంది. వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కోసం ఇరువురు నేతలు ఢీ అంటే ఢీ అంటున్నారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ భట్టి పాదయాత్ర నియోజకవర్గంలో ప్రవేశిస్తున్న సమయంలో పొన్నాల వర్గం నాయకులు ప్రెస్ మీట్ పెట్టి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించి తేనె తుట్టెను కదిలించారు. ఆ వెంటనే కొమ్మూరి వర్గం స్పందించింది. మరో 6 నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు వస్తున్నట్లు వార్తలు వెల్లువెత్తుతున్న తరుణంలో పార్టీలోని వర్గ పోరు పార్టీకే ఖచ్చితంగా నష్టం చేస్తుందనే విషయాన్ని నాయకులు గుర్తెరుగాలని కార్యకర్తలు చెబుతున్నారు. అధిష్టానం కూడా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

సీఎం కప్ 2023 సర్టిఫికేట్స్ పంపిణీ

నవతెలంగాణ-లింగాల ఘనపురం

మండలంలోని గవర్నమెంట్ హై స్కూల్‌లో జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ సీఎం కప్-23 స్పోర్ట్స్ చైర్మన్ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అధ్వర్యంలో మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు బుధవారం సర్టిఫికేట్స్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుడి వంశిధర్ రెడ్డి, ఎంపీడీవో మల్లిఖార్జున్, ఎస్ఐ బోగం ప్రవీణ్, నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, పీఈటీ కిష్టయ్య, మండల సమన్వయకర్త బొల్లంపల్లి నాగేందర్, దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల బాగ్యాలక్ష్మి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేసిన ఎంపీపీ

నవతెలంగాణ-గూడూరు

సీఎం కప్ క్రీడల్లో విజేతలకు ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్ నాయక్ కబడ్డీ, వాలీబాల్, కోకో క్రీడల్లో విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణి, ఎస్ఐ దిలీప్, గూడూరు సర్పంచ్ నునావత్ రమేష్, ఎంపీటీసీ కత్తి స్వామి, జడ్పీపీఎస్ బాలుర హెచ్ఎం కాంతారావు, ఎంపీడీవో ఆఫీస్ సూపరింటెండెంట్ కరణ్ సింగ్‌లు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన రాంబాబు



నవతెలంగాణ-గూడూరు

మండలంలోనీ ఐకేపి సెంటర్‌ని బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రాంబాబునాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్ళీ వర్షాలు పడే సమయం వచ్చిందని ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని, తాలు, తేమ పేరుతో విచ్చలవిడిగా తీస్తున్న తరుగును నియంత్రించాలని కోరారు. లేకుంటే రైతులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాసమల్ల వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వడ్లకొండ యాకయ్య, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి భాస్కర్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి : కుర్ర మహేష్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో అన్ని రకాల వసూలు కల్పించాలని వ్యాకాసా జిల్లా నాయకులు కుర్ర మహేష్ డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని పరిశీలించారు. ఉపాధి హామీ పథకం లక్ష్యాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నీరుగారుస్తున్నాయని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో నిధులు కోత పెట్టి ఉపాధి లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ఉపాధిలో నూతన పద్ధతులు తీసుకువచ్చి మెట్లను వాచర్లను ఫీల్డ్ అసిస్టెంట్ రద్దు చేసే ప్రక్రియను ముందుకు తీస్తున్నారన్నారు. ఉపాధి పథకంలో 60 శాతం నిధులు కాంట్రాక్టర్ మెటీరియల్ వర్క్‌కు మళ్ళిస్తున్నారని విమర్శించారు. పెండింగ్ బిల్లులు తక్షణం విడుదల చేయాలన్నారు.కూలీలకు వారాంతంలో పే స్లిప్పులు, పని ప్రదేశాల్లో సౌకర్యాలు వసతులు సమకూర్చాలన్నారు, కేంద్ర ప్రభుత్వ సమ్మర్ అలవెన్స్ కట్ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కడారి ప్రవీణ్, బిర్రు కిరణ్, వెన్నం రామన్న, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్, బొబ్బ గోవి, అలవాల చిరంజీవి, తిప్పతీరి మల్లయ్య ఎస్కే సలీం పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడుగా వెంకన్న



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎనుకున్నారు. బొడ్డు వెంకన్న (సాక్షి)-అధ్యక్షులు, గంగరబోయిన జానకి రాములు (ప్రజాదర్బార్)ఉపాధ్యక్షులు, రేగు యాదగిరి (ఆంధ్రజ్యోతి) ప్రధాన కార్యదర్శి, కర్రే వీరయ్య (ఈనాడు) కోశాధికారి, కార్యవర్గ సభ్యులు ఇటుకల బాలకృష్ణ(మనం), బర్ల శ్రీనివాస్(ఆంధ్రప్రభ), బొడ్డు రంజిత్(జనంసాక్షి), శాడ పరుష రాములు (మెట్రో ఈవెనింగ్), గాదె కిరణ్ కుమార్ (మన తెలంగాణ) తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ పరామర్శ



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని గుడిబండ తండా పటేల్ గూడెం గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన గోటుకుల యాకన్న, సంధ్య, కూతురు చందన కుటుం బీకులు రోడ్డు ప్రమాద బారిన పడడంతో స్థానిక జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ బుధవారం పరామర్శించారు. కుటుంబ పెద్ద దిక్కు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హాస్పిటల్‌కి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలో చనిపోయాడని భార్యకు కుడికాలు రెండు చోట్ల, కూతురు చందన కాలు, చేయి విరిగి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని ప్రమాదానికి కారణమైన వారి నుండి 2 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇప్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లకావత్ యాకూబ్ శోభానా, మల్లారెడ్డి ఉపసర్పచ్ మునిలత ప్రభాకర్, కలమ్మ, వెంకట్ రెడ్డి, పెద్ద యాకన్న, రమేష్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి ఆశీర్వాదం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల పరిధిలోని కుదురుపల్లి గ్రామానికి చెందిన మరబోయిన రామయ్య ఆహ్వానం మేరకు రామయ్య కుమార్తె కర్ణ వేదన కార్యక్రమంలో మహదేవ పూర్ పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మతిస్థిమితం లేని మహిళ మృతి

నవతెలంగాణ- టేకుమట్ల

మతిస్థిమితం సరిగా లేక మహిళా మృతిచెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన గసిగంటి కొమురయ్య కూతురు అయిన సంధ్యను కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల్ నల్లని రామయ్యపల్లి గ్రామానికి చెందిన సతీష్‌తో గత 3 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. కాగా మతురాలు సంధ్య (30) కొంతకాలం నుండి మతిస్థిమితం సరిగా లేక తిరుగుతూ ఉండేది. ఈనెల 16న తన తల్లి ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలకు వేసుకునే సూపర్ వాస్మెయిల్‌ను తాగగా చికిత్స నిమిత్తం చిట్యాల ప్రాథమిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి డాక్టర్ మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మతురాలి తండ్రి గసికంటి కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై చల్ల రాజు తెలిపారు.

సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు



హైదరాబాద్‌లో రోడ్లు, భవనాల, శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని, పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును, గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను బుధవార ములుగు ఎమ్మెల్యే సీతక్క మర్యాదపూర్వకంగా కలిసారు. ములుగు నియోజకవర్గం లోని సమస్యలు, పలు పనులు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏటూరు నాగారం మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ములుగు నియోజక వర్గం వెనుకబడిన ప్రాంతం అని, ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ములుగు మండలం లోని జంగాల పల్లి నుండి సర్వాపూర్ వరకు రోడ్డు వైండింగ్, జంగాల పల్లి గ్రామంలో సైడ్ డ్రైనేజీ శ్రీనగర్ నుండి కొడిశల కుంట రోడ్డు అబ్బాపూర్ సైడ్ డ్రైనేజీకి నిధులు మంజూరు చేయాలని కోరారు. మంగపేట మండలం కోమటిపల్లి నుండి కాటాపూర్ రోడ్డు కు పూర్తిస్థాయి నిధులు మంజూరు చేయాలని కోరారు.

జక్కు రాకేష్, జవ్వాజి తిరుపతి ఆశీర్వచనాలు

నవతెలంగాణ-పలిమెల



పంకెన గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాగె కిష్టయ్య-లక్ష్మి కూతురు లీనా కర్ణవేదన వేడుకలు బుధవారం జరిగాయి. బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్, మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, సర్పంచ్ జవ్వాజి పుష్పలత, బీఆర్ఎస్ నాయకులు హాజరై లీనాను ఆశీర్వదించారు. భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు, జక్కు రాకేష్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలోని ముఖ్యమైన సందర్భాలను ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. జవ్వాజి తిరుపతి మాట్లాడుతూ తనను ఆహ్వానించినందుకు సంతోషం వ్యక్తంచేశారు. రాబోయే ఎన్నికల కోసం ఇప్పటినుండి కష్టపడుతూ మధన్న గెలుపు కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంకు బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పాగె సడవలి, గ్రామ అధ్యక్షులు మోతే కిష్టయ్య, యూత్ నాయకులు ఏర్ని సుధాకర్, పాగె.సురేష్, మోతే, ప్రశాంత్, కమ్మల రంజిత్, మహేష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

బాధిత రైతులకు కాంగ్రెస్ పరామర్శ

నవతెలంగాణ-ములుగు



ములుగు మండలం భూపాల్‌నగర్ గ్రామంలో అగ్ని ప్రమాదంలో పంట నష్టపోయిన రైతులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా ఆధ్వర్యంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా సమన్వయ కమిటీ అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ బుధవారం పరామర్శించారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైందని అన్నారు. వర్షాల వల్ల నష్టపోతే నష్టపరిహారం ఇవ్వకుండా రైతుల చావుకు కారణమవు తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అగ్ని ప్రమాదం వల్ల నష్టపోయిన పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి రైతన్నలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తామన్నారు. అలాగే అగ్నిప్రమాదంలో పంట నష్టపోయిన రైతులతో ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క చరవాణిలో మాట్లాడారు. తగిన నష్టపరిహారం ఇప్పిస్తానని రైతులకు ఆమె హామీ ఇచ్చారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, కిసాన్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్, ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, నల్లెల్ల భరత్, సోమిశెట్టి బక్కయ్య, గోదాల శ్రీనివాస్‌రెడ్డి, కొలిపాక సాంబయ్య, సింగరబోయిన సమ్మయ్య, నోరా వేణు, గుండా విష్ణు, పంట నష్టపోయిన రైతులు పత్తిపాక కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మండుతున్న ఎండలు

ప్రజలకు తప్పని ఇక్కట్లు

44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

నవతెలంగాణ-మహాదేవపూర్



రోజు రోజుకు భానుడు తన ఉగ్రరూపాన్ని చూపి స్తున్నాడు. మేలో ఎండలు విపరీతంగా పెరగడంతో పాటు వడగాలులు వీస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతు న్నాయి. మహదేవపూర్ మండలంలో బుధవారం 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడం విశేషం. వివిధ పనుల నిమిత్తం బయటకు వచ్చే వారు ఉదయం వేళల్లో వచ్చి వెంటనే పనులు చూసుకుని ఇంటి దారి పడుతున్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ ఆరంభంలో ఎండలు తీవ్రంగా పెరిగాయి. ఇదే క్రమంలో వాతావరణంలో ఏర్పడిన మార్పుల వల్ల వరుసగా వర్షాలు కురవడంతో దాదాపు 20 రోజుల పాటు వాతావరణం చల్లబడింది. దీంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో మళ్లీ భానుడు తన ప్రతాపాన్ని చూపడంతో వారం రోజులుగా ఉష్ణోగ్రతలు పెరుగి పోతున్నాయి. ఇదే సమయంలో వివాహ వేడుకలు పెద్ద ఎత్తున జరుగుతుండడంతో హాజరయ్యే వారు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

ఉదయం నుండే వడగాలులు



మహాదేవపూర్ మండలంలో ఉదయం నుంచి భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వీస్తున్న వడగాలులతో తిప్పలు తప్పట్లేదు. ఉదయం 8 గంటలకే ఎండలు ఆరంభమై తీవ్రస్థాయిలో పెరిగి సాయంత్రం 6 గంటల వరకు దంచి కొడుతున్నాయి. దీంతో ఇళ్లలో ఉన్న ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వాడకం పెరిగింది. మిట్ట మధ్యాహ్నం భానుడి ప్రతాపంతో నిప్పులు చెరుగుతున్నాయి. ఎండ వేడిమిని తట్టుకోలేక ప్రజలు ఎవరు రోడ్డు మీదకు రావాలంటేనే బెంబేలెత్తి పోతున్నారు. మండలంలో ఎక్కడ చూసినా రోడ్లన్ని నిర్మానుష్యంగా మారిపోతున్నాయి. ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం ఎండలు ఎక్కువగానే ఉన్నాయని చెప్పవచ్చు. ప్రజలు ఎండ వేడిమిని తట్టుకునేలా ప్రత్యామ్నాయాలు ఏర్పాటు చేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రాకూడదని వైద్యులు పేర్కొంటున్నారు.

19న జాబ్ మేళా...

జిల్లా ఉపాధి అధికారి కుమారస్వామి

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లా లోని నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈనెల 19న శుక్రవారం ములుగులో జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు ములుగు జిల్లా ఉపాధి అధికారి కుమారస్వామి బుధవారం తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ ఆపై చదివిన అభ్యర్థులు అర్హులన్నారు. సుస్థిర ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీయువకులు బయోడాటాతో పాటు విద్యార్హతల సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలతో ఈనెల 19న ఉదయం 11గంటలకు ములుగు జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళాకు హజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు 8297338888లో సంప్రదించాలని ఆయన కోరారు.



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గణపురం

కేటీకే ఓసి త్రీ ప్రాజెక్ట్ లో సైకిల్ షెడ్ ప్రవేట్ కేర్ టేకర్‌గా పనిచేస్తున్న భద్రయ్య ఇటీవల మృతిచెందాడు. బుధవారం బాధిత కుటుంబానికి కేటీకే ఓసి త్రీ ప్రాజెక్టు కార్మికులు అధికారులు రూ.100200 ఆయన భార్య పేరున డిపాజిట్ చేశారు. కేటీకే ఓసి త్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్ మాట్లాడుతూ కేటీకే ఓసి త్రీ ప్రాజెక్ట్ కార్మికులు అధికారులు వివిధ సంఘాలకు చెందిన యూనియన్ నాయకులు అందరూ కలిసి చందా వేసుకొని బాధిత కుటుంబానికి అందజేయడం మంచి సంప్రదాయమని వారందరికీ కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాంబాబు, సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి వెల్ఫేర్ ఆఫీసర్ సాయి కష్ణ, అధికారులు శ్రీనాథ్, వివిధ సంఘాలకు చెందిన యూనియన్ నాయకులు విజేందర్, సుదర్శన్, రామచందర్, శంకర్, మురళీకష్ణ, కృష్ణారెడ్డి, యూసుఫ్, తదితర కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు అధికారులు పాల్గొన్నారు.



మాజీ ఎంపీపీకి పలువురి పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని గంగారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కొండూరి శ్రీదేవి మామ కొండూరి మల్లూరు ఇటీవల మృతిచెందాడు. బుధవారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు, కామారం సర్పంచ్ రేగ కళ్యాణి, నర్సాపూర్ సర్పంచ్ నరసింహ స్వామి, కాటాపూర్ సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దానక నర్సింగరావు, తాడ్వాయి ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, తుడుందెబ్బ, ఆదివాసి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

పూజా సామాగ్రి కోసం ప్రతిపాదనలు

నవతెలంగాణ-మహాదేవపూర్

కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానంలో మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వరదేవస్థానంలో ప్రతి నిత్యం జరిగే దూప దీప నైవేద్యం, అన్నదానం పై ప్రతిపాదనలు తయారు చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారిఎస్ మహేష్ బుధవారం ప్రకటనలో తెలిపారు. పండుగలకు వినియోగించు సామాగ్రి పరిణామమును గత పది సంవత్సరాల నుండి జరుపబడుతున్న విధమును పరిగణలోకి తీసుకుని ఆలయ సంప్రదాయానికి అనుగుణంగా దేవదాయ శాఖ చట్టం ప్రకారం రాబోవు మూడు సంవత్సరాల కాలానికి అర్చక స్వాముల ఆమోదంతో ప్రతిపాదనలు తయారు చేసినట్లు తెలిపారు. ప్రతిపాదనలను దేవదాయ శాఖ కమిషనర్‌కు పంపడానికి 30 రోజుల గడువు ఉన్నందున దీనిపై సూచనలు, సలహాలు ఫిర్యాదుల చేయాలనుకునే వారు 30 రోజుల్లో లిఖితపూర్వకంగా తెలపాలని పేర్కొన్నారు.



క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం కప్ ఆటల పోటీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో బుధవారం సాయంత్రంసీఎం కప్పు ఆటల పోటీలు గత రెండు రోజుల నుండి జరుగుతున్నాయి. ముగింపు రోజు బుధవారం ముఖ్య అతిథులుగా ఎంపీపీ రాణి బాయిరామారావు, జెడ్పిటిసి గుడాల అరుణ హాజరై మాట్లాడారు. మారుమూల ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం కప్ పోటీలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. వాలీబాల్ విన్నర్ అంబటిపల్లి, రన్నర్ ఎనకపల్లిగా నిలిచింది. కబడ్డీ విన్నర్ బొమ్మపూర్ రన్నర్ కుదురుపల్లి కాగా కోకో విన్నర్ మహాదేవపూర్, రన్నర్ మహాదేవపూర్ నిలిచింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు ఎంపీటీసీలు సర్పంచులు క్రీడాకారులు పాల్గొన్నారు

నిబంధనల మేరకు ప్రతిపాదనలు తయారు చేయాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోయిన ప్రతి లబ్దిదారునికి భూ విస్తీర్ణాన్ని బట్టి ఆర్ఆర్ ప్యాకేజీలో నిర్ణయించిన నిబంధనల మేరకు అర్హులైన ప్రతి లబ్ది దారునికి పరిహారం అందేలా చివరి లిస్ట్ త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. బుధవారం సింగరేణి భూసేకరణలో భాగంగా గడ్డిగానిపల్లి లబ్ధిదారుల ఎంపికపై భూపాలపల్లి తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి అధికారులకు తగు సలహాలు సూచనలు చేశారు. ప్రతిపాదనల ఎంక్వయిరీ అమలుపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి నివేదికలు, రికార్డులు, తనిఖీ చేశారు. ఈసమావేశంలో భూపాలపల్లి తాహసీల్దార్ ఎండి.ఇక్బాల్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బంధాలు, బంధుత్వాలే బలం, బలగం

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ-ములుగు



నాగరిక సమాజంలో బిజీ జీవితాన్ని గడుపుతున్న నేటితరం ప్రజలు బంధాలను మర్చిపోతున్నారని, ఎంత స్థాయికి ఎదిగినా బంధాలు, బంధుత్వాలే మనకు బలం, బలగమని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. మంగళవారం రాత్రి తస్లీమా స్వగ్రామం రామచంద్రాపురం గ్రామంలో సబ్ రిజిస్ట్రార్ తస్లీమా ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శించారు. ప్రజల తో కలిసి బలగం సినిమాను తిలకించారు.ఈ సందర్భంగా తస్లీమా మాట్లాడుతూ తెలంగాణ భాష యాసను, పల్లె జీవనాన్ని తలపిస్తూ, కుటుంబాలలో ఉన్న చిన్నచిన్న మనస్పర్థలను కళ్ళకు కట్టినట్లు బలగం సినిమాలో చూపించారని, మాఊరంతా కలిసి ఒక చోట చేరి సినిమా ప్రదర్శన చూడటం సంతోషంగా ఉందని అన్నారు. ఆస్తులు, అంతస్తులు, పగలు, కోపాలు, ద్వేషాలు అవేవీ మన వెంటరావన్నారు. మాగ్రామంలో అందరు చెల్లి, అక్క, అమ్మ, అత్త ,అన్న, తమ్ముడు, బాబాయ్, మామ అనే బంధుత్వంతో పిలుచుకుంటామని, మా ఊరే బలం..మాఊరి ప్రజలే మాబలమని తస్లీమా అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హట్కర్ కల్పన - రూప్ సింగ్, గ్రామ పెద్దలు దొంతి ప్రతాప్ రెడ్డి, దొంతి రాంరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా అధ్యక్షులు అశోక్‌పటేల్‌కు సత్కారం

నవతెలంగాణ-ములుగు



కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులుగా నూత నంగా నియామకమైన పైడాకుల అశోక్‌పటేల్‌ను బుధ వారం కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతనిపుల భిక్షపతి పటేల్, వంగ రవియాదవ్ ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా అశోక్ పటేల్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కలిసికట్టుగా పనిచేసి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని ముందు వరుసలో ఉంచేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాసం రవికుమార్, పౌడల ఓం ప్రకాష్, షకీల్, జాఫర్, బోయిని రాజు, కొత్తకొండ రమేష్, రాజు, ఓరుగంటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు భద్రయ్యకు సన్మానం

నవతెలంగాణ-ములుగు



ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ నాయకత్వంలో నూతనంగా ములుగు జిల్లా అధ్యక్షులుగా నియమితులైన గడ్డం భద్రయ్య మాదిగను ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ ఆధ్వర్యంలో బుధవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఊట్ల మోహన్ మాదిగ, జయశంకర్ భూపాల పల్లి జిల్లా అధికార ప్రతినిధి మేకల ఓంకార్ మాదిగ, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్ మాదిగ, ములుగు జిల్లా నాయకులు రత్న దామోదర్, మాదిగ, గడ్డం జగదీష్, బలుగూరి హరీష్, కలువల సంజీవ్‌లు పాల్గొన్నారు.

సీఎం ట్రోఫీలో ముకునూరు యూత్ హవా...

నవతెలంగాణ-పలిమెల



సీఎం కప్ ట్రోఫీలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం ముకునూరు గ్రామ స్తులు హవా చాటారు మండలంలోని బోడాయి గూడెం క్రీడా మైదానంలో ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం ట్రోఫీలో కబడ్డీ క్రీడలో ముకునూరు యూత్ సత్తా చాటారు. ఉత్తమ రైడర్‌గా తిక్క వేణు ఉత్తమ డిపెండర్‌గా ఆలం లక్ష్మణ్ బహుమతులు అందుకున్నారు. వాలీబాల్ పోటీలలో హెూరా హెూరి తలపడి దమ్మూర్ గ్రామం యువత మొదటి స్తానం లో నిలిచింది, రెండవ స్తానం లో బోడాయి గూడెం నిలిచి బహుమతులు పొందారు. వారి ప్రతిభ ను చూసి గ్రామ, మండల ప్రజలు అభినందించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కురుసం బుచ్చక్క, సర్పంచ్ జవ్వాజి పుష్పలత, కార్యదర్శి శ్రీదర్ తదితరులు పాల్గొని అవార్డులు ప్రదానం చేశారు

బాధిత కుటుంబాలకు తస్లీమా పరామర్శ

ములుగు-ములుగు



ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహృదయాన్ని చాటుకున్నారు. వెంకటాపూర్ మండలం రామంజాపూర్ గ్రామ పరిధి గుంటూరుపల్లికి చెందిన సామర్ల పోశయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించాడు. వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామానికి చెందిన ముసిగుంపుల సుధాకార్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న తస్లీమా బుధవారం ఇరువురి బాధిత కుటుంబాల సభ్యులను పరామర్శించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇరు కుటుంబాలకు 50 కేజీల చొప్పున బియ్యం అందించారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు , ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.